Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 201 విశాఖపట్నం, 23 మే 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

మోదీకి పాదాభివందనం చేసిన పాపువా న్యూ గినీ ప్రధాని జేమ్స్ మారాపే

విజయవాడ, (పీఐబీ): ఫోరమ్ ఫార్ ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్ (ఎఫ్ఐపిఐసి) మూడో శిఖర సమ్మేళనం సందర్భం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పోర్ట్ మోరెస్ బీ లో పాపువా న్యూ గినీ (పిఎన్ జి) ప్రధాని శ్రీ జేమ్స్ మారాపే తో జరిగిన ద్వైపాక్షిక సమావేశం లో పాలుపంచుకొన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన కు సాదరంగా స్వాగతం పలికినందుకు మరియు మూడో ఎఫ్ఐపిఐసి శిఖర సమ్మేళనాని కి సహ అతిథేయి గా వ్యవహరిస్తున్నందుకు ప్రధాని మారాపే కు ధన్యవాదాల ను తెలియ జేశారు. ఇద్దరు నేత లు వారి ద్వైపాక్షిక సంబంధాల ను అవలోకించారు. అంతేకాకుండా వ్యాపారం మరియు పెట్టుబడి, ఆరోగ్యం, సామర్థ్య నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి, ఇంకా ఇన్ ఫర్ మేషన్ టెక్ నాలజీ లు సహా, వివిధ రంగాల లో భాగస్వామ్యాన్ని మరింత గా బలపరచుకోవడాని కి గల మార్గాలు మరియు ఉపాయాలపై చర్చించారు. జలవాయు సంబంధి కార్యాచరణ తో ముడిపడ్డ అంశాలు మరియు రెండు దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాల ను ప్రోత్సహించడానికి

(మిగతా 2లో)

మచిలీపట్నం నిర్మాణ పనులను ప్రారంభించిన వైఎస్ జగన్

మచిలీపట్నం: మచిలీపట్నం పోర్ట్ నిర్మాణ పనులు మొదలయ్యాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ ఇది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. దీని నిర్మాణ పనులను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. మొత్తంగా ఈ పోర్ట్ నిర్మాణ వ్యయం 11,464 కోట్ల రూపాయలు. తొలి దశలో 5,156 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కాకినాడ జిల్లాలతో పాటు తెలంగాణలోని ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి వచ్చే ఎరువులు, బొగ్గు, వంటనూనెలు, కంటైనర్లు, వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంట్, గ్రానైట్, ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయడానికి ఈ పోర్ట్ ఉపయోగపడుతుంది. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి రాష్ట్రంలో ఆరు ఓడరేవులు మాత్రమే నిర్మితం అయ్యాయి.

వైఎస్ జగన్ ప్రభుత్వం తన హయాంలో గత నాలుగేళ్లలో హయాంలోనే నాలుగు కొత్త ఓడరేవుల నిర్మాణాన్ని

(మిగతా 2లో)

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో "కస్టమర్ మీట్"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆర్ఐఎన్ఎల్ మార్కెటింగ్ ద్వారా ఉక్కునగరంలోని గురజాడ కళాక్షేత్రం లో ఆర్ఐఎన్ఎల్ పెద్ద ఆర్ఐఎన్ఎల్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ "కస్టమర్ మీట్" నిర్వహించింది. ఎగుమతి కస్టమర్లతో పాటు భారతదేశం నలుమూలల నుండి సుమారు 100 మంది కస్టమర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. భారతదేశం అంతటా 23 శాఖలలో నిర్వహించబడుతున్న

(మిగతా 2లో)

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కురుపాం మార్కెట్, టౌన్ హాల్ రోడ్డు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు, కోటవీధి, పెంపీధి, ఫిషింగ్ హార్బర్, కొప్పుల వీధి తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ

(మిగతా 2లో)

వర్సిటీ ప్రాంగణమంతా ఔషధ మొక్కలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని పర్యావరణహితంగా మలచాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. సోమవారం ఉదయం ఏయూ హార్టికల్చర్ విభాగంలో ఔషధ, అలంకరణ, నీడనిచ్చే మొక్కల పెంపకాన్ని ప్రారంభించారు. వర్సిటీ అధికారులతో కలసి మొక్కలను నాటారు. వర్షాలాం ప్రారంభం అయ్యే సమయానికి వర్సిటీలో ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. పక్షులకు ఆశ్రయం ఇస్తూ, ఆహ్లాదాన్ని పంచే విధంగా ఉండే మొక్కలను ఎంపిక చేయాలని సూచించారు. భవనాలకు సమీపంలో కాకుండా దూరంగా మొక్కలను నాటి, పెంచాలని సూచించారు. తద్వారా భవనాలు దెబ్బతినకుండా ఉంటాయన్నారు. వర్సిటీలో వృక్షాలు పెంచడానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, ప్రణాళికా బద్ధంగా విద్యార్థులను భాగం చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామన్నారు. దీనికి అవసరమైన మొక్కలను వర్సిటీలో సొంతంగా తయారు చేసే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా వర్సిటీ స్వయంగా అభివృద్ధి చేస్తున్న నర్సరీలో పలు మొక్కలు, వాటి ప్రత్యేకతలను వీసీ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహా రావు, వి.విజయలక్ష్మి, టి.శోభక్రి, బ్యూటిఫికేషన్ విభాగం గౌరవ సంచాలకులు డాక్టర్ జి.వీర్రాజు, డాక్టర్ జె.ప్రకాశ రావు, శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వర్సిటీ ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

సీనియర్ నటుడు శరత్ బాబు కన్నుమూత!

ప్రముఖ సినీ నటుడు శరత్ బాబు తెలుగు చిత్ర పరిశ్రమను కన్నీటి సాగరంలో ముంచి వెళ్లిపోయారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఏ ఐ జి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు తుది శ్వాస విడిచారు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న శరత్ బాబు మొదట బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు.

అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్లోని ఏఐజి ఆసుపత్రిలో చేర్పించారు. అయితే ఇతరత్రా అనారోగ్య సమస్యలు చోటుచేసుకోవడంతో ఆయన ఆరోగ్యం ఈరోజు విషమంగా మారింది. ఈరోజు మధ్యాహ్నం శరత్ బాబు ఆస్పత్రిలోనే తుదిశ్వాస విడిచారు. శరత్ బాబుకు ప్రస్తుతం 71 సంవత్సరాలు. శరత్ బాబు అసలు పేరు సత్యం బాబు దీక్షితులు.

ఆమదాలవలస లో జన్మించిన ఆయన పోలీస్ ఆఫీసర్ కావాలని కలలు కన్నాడు. కానీ ఆయన కళ్ళ సమస్యల వల్ల పోలీస్ కాలేకపోయాడు. ఆ తర్వాత ఓ పేపర్ లో ఆడిషన్ ప్రకటన చూసి సినిమా యాక్టర్ గా ఆడిషన్ కు వెళ్ళిన ఆయన ప్రముఖ దర్శకుడు బాలచందర్ దర్శకత్వం వహించిన అపరుగల్ సినిమా ద్వారా మొదట తమిళ చిత్ర పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చారు.

ఆ సినిమా తెలుగులో ఇది కథ కాదు సినిమాగా బాలచందర్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఆ సినిమాలో శరత్ బాబు, కమల్ హాసన్, చిరంజీవి, జయసుధ వంటి గొప్ప నటులతో కలిసి నటించారు. ఆ సినిమాలో ఆయన వారికి దీటుగా తన నటనను ప్రదర్శించారు. ఆ తర్వాత ఆయన సినీ ప్రపంచంలో వెనక్కు తిరిగి చూడలేదు. తెలుగు సినిమా చరిత్రలో విలక్షణమైన నటుడిగా గుర్తింపు పొందిన ఆయన తెలుగుతో పాటుగా

(మిగతా 2లో)

16వ వర్ధంతి



జననం: 19-02-1936 మరణం: 23-05-2007
పి.అప్పల నరసింహం EX.M.P.
మధుర స్మృతులను మాకు మిగిల్చి
దివ్య పథానికి మీరు వెళ్లిపోయినా
మౌనంగానే ముందుకు సాగుతున్నాం
మీ ఆత్మబలం తోడురాగా.....
ఇట్లు : కుటుంబ సభ్యులు

ఏపీకి వాతావరణశాఖ శుభవార్త

నైరుతి రుతుపవనాలు రాబోయే రెండు రోజుల్లో దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లో ప్రవేశించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ తమిళనాడు పరిసరాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి సగటున 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించివుంది. విదర్భ నుంచి దక్షిణ తమిళనాడు మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం వరకు తెలంగాణ, రాయలసీమ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తున ఉత్తర-దక్షిణ ద్రోణి విస్తరించి ఉన్నట్లు పేర్కొంది. ఉపరితల ఆవర్తనం ప్రభావం వల్ల రాష్ట్రంలోని ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో ఈరోజు, రేపు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. గరిష్ట ఉష్ణోగ్రతలో పెద్దగా మార్పులు ఉండవని పేర్కొంది. ఒకటి రెండు ప్రాంతాల్లో గంటకు 40-50కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది. కొన్ని ప్రాంతాల్లో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొన్ని చోట్ల గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీచే అవకాశమున్నట్లు పేర్కొంది.

ఆగ్నేయ బంగాళాఖాతం, నికోబార్ దీవులు, దక్షిణ అండమాన్ సముద్రంలోని కొన్ని భాగాల వరకు నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వాతావరణ శాఖ రెండురోజుల క్రితమే బులెటిన్ విడుదల చేసింది. జూన్ 4వ తేదీ నుంచి దక్షిణ భారతదేశంలో రానున్నట్లు వెల్లడించింది. జూన్ 4 న దేవభూమి కేరళను తాకి.. అక్కడి నుంచి ఏపీ, తెలంగాణ రావడానికి కొద్ది రోజుల సమయం పడుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు.

ఉత్సాహంగా సమ్మర్ కోచింగ్ క్యాంపులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు సమ్మర్ కోచింగ్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి పరిధిలోని పాఠశాల విద్యార్థులకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ, పోలీస్ కమిషనర్ సి.ఎం.త్రివిక్రమ్ వర్మ, డిప్యూటీ మేయర్లు, పోర్ లీడర్లు తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని 15 రోజులు పాటు నిర్వహించే ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో 5 నుండి 16 సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చని, జివిఎంసి పరిధిలోని 98 వార్డులలో సుమారు పదివేల మంది విద్యార్థులు పాల్గొంటారని మేయర్ తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ జివిఎంసి నిర్వహిస్తుందని కోవిడ్ కారణంగా గత రెండు ఏళ్ల ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు నిర్వహించబడలేదు. మరల ఇప్పుడు రెండు వారాలు పాటు 333 సమ్మర్ కోచింగ్ సెంటర్లో 33 రకాల ఈవెంట్స్ జరుగుతాయన్నారు. ఈ

(మిగతా 2లో)

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500లకు మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సత్కరించిన జిల్లా కలెక్టర్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ వసతి గృహాల్లో చదువుకు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 500 పైబడి మార్కులు సాధించిన 16 మంది విద్యార్థినీ-విద్యార్థులు, తల్లిదండ్రులను సోమవారం మధ్యాహ్నం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా, జిల్లా కలెక్టరు డా.కృతికాశుక్లా, జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ చేతుల మీదుగా విద్యార్థులకు జ్ఞాపిక, డిక్షనరీ, ప్రశంస పత్రంతో సత్కరించారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని ఎంపీ, కలెక్టరు ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమాధికారి ఎస్.వీ.ఎస్. సుబ్బలక్ష్మి, కాకినాడ, తుని, పెద్దాపురం డివిజన్ల సహాయ బిసి సంక్షేమాధికారులు టీవీఎస్ ప్రసాద్,ఎన్.రాజేశ్వరి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

శతశాతం సంతృప్తి చెందేలా జగనన్నకు చెబుదాం

విజయనగరం: ఫిర్యాదు దారులు శతశాతం సంతృప్తి చెందేలా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ఈ కార్యక్రమంపై మండల, జిల్లా స్థాయి అధికారులంతా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. అసంతృప్తిని వ్యక్తం చేసే ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

ప్రతిష్టాత్మకంగా జెకెసి

మండల ప్రత్యేకాధికారులు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఈఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్నకు చెబుదాం (జెకెసి), నాడూ-నేడు, గడప గడపకు మన ప్రభుత్వం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలపై మండలాల వారీగా సమీక్షించారు. స్పందన ఫిర్యాదుదారులను శతశాతం సంతృప్తి పరిచే బాధ్యత మండల స్థాయిలో ఎంపిడిఓలు, తాశిల్దార్లపైనే ఉందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయికి వెళ్లి వారి సమస్యను పరిశీలించాలని సూచించారు. అసంతృప్తి వ్యక్తం చేసిన వారితో నేరుగా మాట్లాడాలని అన్నారు. ఎపి సేవా పోర్టల్‌లో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంపై, రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌పై అవగాహన

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించిందని, దీనిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు గ్రామాలకు వెళ్లే షెడ్యూలను ముందుగానే ప్రకటించాలని, సంబంధిత సచివాలయంలో, ఇతర చోట్ల ఈ షెడ్యూల్సు ఉంచాలని చెప్పారు. వైద్యులు గ్రామాలకు సకాలంలో వస్తున్నదీ లేనిదీ గమనించాలని సూచించారు. ఉదయం సాధారణ రోగులను పరిశీలించడంతోపాటు, మధ్యాహ్నం నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలని, మంచాలకు పరిమితమైన కేసులను, గర్భిణులను, రక్తహీనత ఉన్నవారిని, బాలింతలకు వైద్యులు సమయం కేటాయించాలని స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

నాడూ-నేడు, గడప గడపకు మన ప్రభుత్వం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనాటికి నాడూ-నేడు పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం క్రింద ఇప్పటివరకు 1008 పనులను మంజూరు చేయడం జరిగిందని, మరో 157 పనులను ఆమోదించవలసి ఉందని చెప్పారు. ఎప్పటికప్పుడు బిల్లుల చెల్లింపు జరుగుతోందని, అయినప్పటికీ పనులు అంత వేగంగా జరగడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణంపై మండలాల వారీగా ఆరా తీశారు. నిర్మాణం తుదిదశకు చేరిన భవనాలను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతి రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 23-05-2022
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
జ్యేష్ఠ మాసం

తిథి : శు. చవితి రా. 11.07
నక్షత్రం : ఆరుద్ర ఉ. 11.40 వ.
వర్జ్యం : రా. 12.46 ల 02.30 వ.

ఆ మూడు కలిస్తే గెలిచేది జగనే... వెటరన్ పొలిటీషియన్ జోస్యం

ఏపీలో జగన్ గెలుస్తారు అని వైసీపీ నేతలు అంటున్నారు. జగన్ సైతం పదే పదే వై నాట్ 175 అంటున్నారు. మళ్లీ గెలిచేది నిలిచేది నేనే అని చెబుతున్నారు. అయితే ఒక ప్రత్యర్థి పార్టీ నిత్యం జగన్ని విమర్శించే పార్టీ జగనే సీఎం గా మళ్లీ అవుతారు అని చెప్పడం అంటే ఆలోచించాలిందే. ఆ పార్టీయే సీపీఐ. వెటరన్ పొలిటికల్ లీడర్ గా ఉన్న నారాయణ తాజాగా మాట్లాడుతూ ఏపీలో తెలుగుదేశం బీజేపీ జనసేన పొత్తులు పెట్టుకుంటాయని అంటున్నారు.

మరి ఆయన నిన్నటిదాకా కమ్యూనిస్టులు తెలుగుదేశంతో కలసి పోటీ చేస్తాయని ఆశాభావంతో ఉండేవారు. మరి ఆయనకు ఇపుడు కొత్త సంకేతాలు ఏ విధంగా వచ్చాయో తెలియదు కానీ కచ్చితంగా ఆ మూడు పార్టీలు కలుస్తాయంటూ బాంబు లాంటి వార్త పేల్చారు. ఇది ఖాయమని కూడా నారాయణ అంటున్నారు.

అయితే ఈ మూడు పార్టీలు కలిస్తే గెలిచేది మాత్రం వైసీపీనే అని ఆయన జోస్యం చెబుతున్నారు. బీజేపీకి దేశవ్యాప్తంగా వ్యతిరేకత ఉంది. పైగా ఆ పార్టీ ఏపీకి ఏమీ చేసింది లేదని అంటున్నారు. బిజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకుంటే అది వైసీపీకి ప్లస్ అవుతుందని మైనారిటీలు ఇతర వర్గాల ఓట్లు అన్నీ గంపగుత్తగా వైసీపీకే పడతాయని అలా జగన్ మళ్లీ సీఎం అవుతారని నారాయణ తనదైన రాజకీయ అనుభవంతో చెబుతున్నారు.

మరి ఈ విషయాలు చంద్రబాబుకు తెలియకుండా ఉంటాయా. ఆయన బిజేపీతో పొత్తు ఉంటే గెలిచి తీరుతామని పాత సెంటిమెంట్ ని నమ్ముకుంటున్నారు. కర్నాటకలో ఇటీవల బీజేపీ ఓడిన సంగతిని కూడా ఆయన మరచిపోయి మరీ కమలంతో చెలిమి అంటున్నారు. ఇక బందరు పోర్టుకు శ్రీకారం చుడుతూ జగన్ కూడా ఎన్ని పార్టీలు పొత్తులు పెట్టుకున్నా గెలిచేది వైసీపీయే అని అంటున్నారు.

నారాయణ అదే చెబుతున్నారు. రాజకీయాల్లో ఎపుడు ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు రెండూ రెండూ నాలుగు ఎపుడూ కావు అవి ఒకటి కూడా కావచ్చు. మరి ఏపీలో మూడు పార్టీలు కలసి వస్తునని వైసీపీ వ్యతిరేక ఓట్లను చీల్చుకుండా ఉండడం కోసమే ఈ పొత్తులు అని పవన్ కూడా ఇటీవల చెప్పుకొచ్చారు. ఓట్ల చీరక అన్నది ఎవరి చేతుల్లో లేదు. పైగా విడిగా పోటీ చేస్తే అభిమానించి పడే ఓట్లు కలసి ఒక్కటిగా ఒకే కూటమిగా పార్టీలు వచ్చినపుడు పడాలని రూల్ ఏమీ లేదు.

దానికి కూటమిలో ఇతర పార్టీలు సచ్చకపోయినా ఆ వైపు చూసి ఓటరు ఓటు వేయాలని అనుకోడు. సీపీఐ నారాయణ చెబుతున్నది ఇదే మరి. పొత్తులు అన్ని వేళలల్లోనూ హిట్ అయిన దాఖలాలు లేవు. ఏపీలో పొత్తులు అందునా బిజేపీతో వెళ్తే విజయిస్తాయని సీపీఐ నారాయణ చెబుతున్న మాటలు హెచ్చరికగా భావించాలా. దీని మీద టీడీపీ పెద్దల ఆలోచనలు ఎలా ఉంటాయో చూడాలి మరి.

ప్రధాని మోదీకి ఫిజీ అత్యున్నత పౌర పురస్కారం

న్యూఢిల్లీ : మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫిజి అత్యున్నత పౌర పురస్కారం లభించింది. ప్రధాని మోదీ వహించిన ప్రపంచ నాయకత్వానికి గానూ "ది కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజి"తో సత్కరించారు.ప్రధాని మోదీ ఫిజి దేశానికి చెందిన సిలివేణి రబుకా నుంచి పతకాన్ని అందుకున్నారు. ఫిజియేతర వ్యక్తికి అరుదైన గౌరవంగా పిఎం మోదీని పౌర పురస్కారంతో సత్కరించారు."ఫిజి పౌర పురస్కారం మన ప్రధానికి దక్కడం భారతదేశానికి పెద్ద గౌరవం. మోదీ ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఫిజియేతరులు కొద్దిమంది మాత్రమే ఈ గౌరవాన్ని అందుకున్నారు" అని ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది.

రెండు దేశాల మధ్య మైత్రిలో కీలక పాత్ర పోషించిన భారత ప్రజలకు, ఫిజీ-ఇండియన్ ప్రజలకు ప్రధాని మోదీ ఈ గౌరవాన్ని అంకితం చేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ట్విట్టర్‌లో తెలిపింది.పాపువా న్యూ గినియాలో ఫోరమ్ ఫర్ ఇండియా-పసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్ (ఎఫఐపిఐసి) సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ రబుకాను కలిశారు.భారతదేశం, ఫిజి దేశాల మధ్య సంబంధాలు రాబోయే సంవత్సర్లల్లో మరింత పటిష్ఠం చేసేందుకు కలిసి పనిచేయడానికి మేం ఎదురుచూస్తున్నామని ప్రధాన మంత్రి అని మోదీ ట్వీట్ చేశారు.ప్రధాని మోదీకి గతంలో పలు దేశాలు అత్యున్నత పౌర పురస్కారాలు అందించాయి.

సముద్ర తీరప్రాంత భద్రతపై మత్స్యకారులకు అవగాహన కల్పించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సముద్రతీర ప్రాంత భద్రతపై మత్స్యకారులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి సముద్రతీర భద్రత కమిటీ సమావేశం సోమవారం సాయంత్రం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ అదనపు ఎస్పీ జి.బి.ఆర్.మధుసూదన్ రావు, కాకినాడ అదనపు ఎస్పీ పి.శ్రీనివాస, కస్టమ్స్, కాకినాడ సీపార్ట్, నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్, తీరప్రాంత పోలీస్ అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతాల్లో పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలన్నారు. తీర ప్రాంత భద్రతపై మత్స్యకారులకు అవగాహన కల్పించాలని ఇందుకు పోలీస్, మెరైన్, నేవీ, కోస్ట్ గార్డ్, మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె తెలిపారు. సముద్రలో ఉన్న బోట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అవసరమైన వాచ్ టవర్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. సముద్రతీర భద్రతకు సంబంధించి అందుబాటులో ఉన్న బోటుల మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధంచేయాలన్నారు. వారంతారాలు, ఇతర పండుగల సందర్భాల్లో సముద్ర స్నానాలు ఆచరించే సమయంలో ప్రమాదానికి గురైన ప్రజలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చేందుకు నైపుణ్యం కలిగిన గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులకు సూచించారు. సమావేశంలో ఇన్‌ఛార్జ్ డీఆర్‌వో కె.శ్రీరమణి, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.సత్యనారాయణ, కస్టం సూపరింటెండెంట్ శివ కుమార్, సీపీవో పి.ప్రేమ్, ఇండియన్ కోస్ట్ గార్డ్ అసిస్టెంట్ కమాండెంట్ జి.యానీ ఎల్, ఐబీ డీఎస్పీ ఎన్.నూకరాజు, మెరైన్ సీఐ సుమంత్ ఇతర అధికారులు హాజరయ్యారు.

(మొదటి పేజీ తరువాయిలు)

మోదీకి పాదాభివందనం చేసిన పాపువా న్యూ గినీ ప్రధాని జేమ్స్ మారాపే

సంబంధించినటువంటి అంశాల పైన కూడా వారు చర్చించారు. పసిఫిక్ ప్రాంత దేశాల యొక్క ప్రాధాన్యాల ను మరియు ఆకాంక్షల కు భారతదేశం యొక్క సమర్థన ను, సమ్మానాన్ని ప్రధాన మంత్రి ఈ సందర్భం లో మరో మారు వ్యక్తం చేశారు.

తమిళ భాష లో అతి ఉత్తమమైన గ్రంథం 'తిరుక్కురల్' ను పాపువా న్యూ గినీకి చెందినటువంటి టాక్ పిసిన్ భాష లో అనువాదం చేసిన పుస్తకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు పాపువా న్యూ గినీ ప్రధాని మారాపే లు ఆవిష్కరించారు. ఈ అనువాద గ్రంథాన్ని భాషా కోవిదురాలు శ్రీమతి సుభా శశింద్రన్ మరియు పాపువా న్యూ గినీ లోని వెస్ట్ న్యూ బ్రిటెన్ ప్రాంత గవర్నరు శ్రీ శశింద్రన్ ముత్తు వేల్ కలసి రచించారు. పుస్తకం లో ప్రధాన మంత్రి మారాపే ముందుమాట కూడా ఉంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రచియుత కు అభినందనల ను తెలియజేశారుబీ పాపువా న్యూ గినీ లో భారతదేశం భావ ధార మరియు సంస్కృతి యొక్క సిద్ధాంతాల ను సంరక్షించడం లో తోడ్పాటు ను అందించినందుకు గాను వారిని ఆయన ప్రశంసించారు.

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో "కష్టమర్ మీట్"

సంఖ్యలో కస్టమర్లను దెస వ్యవస్థగా కలిగి ఉంది.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ. అతుల్ భట్, సీఎండీ, ఆర్‌బివిఎస్‌ఎల్‌తో బాటు, డి.కె మొహంతి, డైరెక్టర్ (కమర్షియల్), శ్రీ. ఎ.కె. బాగ్చి, డైరెక్టర్ (ప్రొజ్) & అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్), డాక్టర్ ఎస్ఎస్ పాండే, డైరెక్టర్ (పర్సనల్) & డా. ఎస్.కరుణ రాజు, ఐఎఎస్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, ఆర్‌బివిఎస్‌ఎల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కస్టమర్‌లను ఉద్దేశించి, ఆర్‌బివిఎస్‌ఎల్ సీఎండీ అతుల్ భట్ మాట్లాడుతూ, "మేము మా కస్టమర్‌లతో అందమైన చక్కటి సంబంధాన్ని పంచుకుంటాము మరియు మా అదృష్టం ఒకరితోమరోకరికి ముడిపడి ఉంది' అని కస్టమర్ మీట్‌ల ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, అతుల్ భట్ అటువంటి ఆల్ ఇండియా కస్టమర్‌ను ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. కష్టకాలంలో కస్టమర్లు అందించిన సహాయాన్ని అతుల్ భట్ ప్రశంసించారు. కంపెనీ వృద్ధి బాటలో భాగస్వాములు కావాలని, ఆర్‌బివిఎస్‌ఎల్ మార్కెట్ వాటాను పెంచుకోవడంలో సహకరించాలని ఆయన కస్టమర్లను అభ్యర్థించారు. ఆగస్ట్'23 నుండి ఉత్పత్తిని పెంచడానికి ప్లాంట్ సిద్ధంగా ఉన్నందున ఎఫ్‌వై23-24 'మొమెంటస్ ఇయర్'గా ఉండబోతోందని మరియు మెరుగైన ఉత్పత్తి స్థాయిల ద్వారా కస్టమర్ల అవసరాలు పూర్తిగా తీర్చబడతాయని ఆయన హామీ ఇచ్చారు.

ఆర్‌బివిఎస్‌ఎల్ డైరెక్టర్ (కమర్షియల్) డి.కె. మొహంతి తన ప్రసంగంలో గ్లోబల్ & దేశీయ మార్కెట్ దృష్టాంతాన్ని వివరించారు. దీర్ఘకాలంలో తమ విలువైన కస్టమర్ల ప్రయోజనాలను పరిరక్షించేందుకు ఆర్‌బివిఎస్‌ఎల్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కస్టమర్లు చూపిన విధేయతకు, ఆర్‌బివిఎస్‌ఎల్ మరియు దాని ఉత్పత్తులకు వారి నిరంతర ప్రోత్సాహానికి మొహంతి మెచ్చుకున్నారు. . కస్టమర్ల ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ, "సరైన సమయంలో - సరైన సమయం వద్ద, సరైన ధరకు అన్న " అనే నినాదంతో కస్టమర్‌ల అవసరాలను తీర్చేందుకు ఆర్‌బివిఎస్‌ఎల్ కు చెందిన అన్ని రంగాలకు చెందిన ఆర్‌బివిఎస్‌ఎల్ బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆర్‌బివిఎస్‌ఎల్ డైరెక్టర్ (కమర్షియల్) డి.కె. మొహంతి అన్నారు.

ఎం. సత్యానందం, చీఫ్ జనరల్ మేనేజర్ & హెచ్ఓడి, మాట్లాడుతూ ఆర్‌బివిఎస్‌ఎల్ ఎఫ్‌వై22-23 సంవత్సరంలో ఆర్‌బివిఎస్‌ఎల్ ఎదుర్కొన్న సమస్యల గురించి వివరించారు. ఎఫ్‌వై23-24 సమయంలో భారతదేశం కోసం స్థిరమైన ఆర్థిక దృక్పథంతో మద్దతునిచ్చే టాప్ మేనేజ్‌మెంట్ యొక్క విజన్ & మిషన్‌తో, ఆర్‌బివిఎస్‌ఎల్ వృద్ధి పథం కోసం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

అనంతరం కస్టమర్లు ఆర్‌బివిఎస్‌ఎల్ యొక్క సీనియర్ అధికారులతో ఫలవంతమైన ఇంటరాక్షన్ సదస్సుల్లో పాల్గొన్నారు. ఇందులో వారికి మార్కెటింగ్ యొక్క వివిధ సమస్యలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని విశాఖ ఉక్కు యాజమాన్యం హామీ ఇచ్చారు.

కస్టమర్‌లు మరియు ఆర్‌బివిఎస్‌ఎల్ ఎఫ్‌వై23-24 కోసం 'విన్-విన్ ప్లాన్'ను రూపొందించడంతో సమావేశం సానుకూల వాతావరణం లో ముగిసింది.

సమావేశం తర్వాత, కొంతమంది కస్టమర్‌లు ఆర్‌బివిఎస్‌ఎల్ యొక్క వివిధ ఉత్పత్తి యూనిట్లు & సెంట్రల్ డిస్పాచ్ యార్డ్ ఆఫ్ మార్కెటింగ్ సందర్శించారు.

చీఫ్ జనరల్ మేనేజర్లు, సీనియర్ అధికారులు, స్టీల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్, వివిధ కార్మిక సంఘాలు, సంఘాల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పారిశుధ్యం ప్రత్యేక దృష్టి సారించండి

శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీధులలో పారిశుధ్య నిర్వహణ సరిగా లేదని కాలువలు, డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, రోడ్లను శుభ్రం చేసిన చెత్త పోగులను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. పారిశుధ్య కార్మికులు ఉదయం 6 గంటల నుండి వీధులో ఉండాలని, క్లాప్ వాహనాలు నిర్ణయిత సమయానికి ఇంటింటి చెత్త సేకరణకు వెళ్లేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాసున్న వర్షాలలం దృష్టిలో ఉంచుకొని కాలువలో వ్యర్థాలు లేకుండా తొలగించాలన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగు వ్యాపించకుండా ఇప్పటి నుండే ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారులలో రాత్రి పారిశుధ్య పనులు సరిగా నిర్వహణ జరగలేదని, రాత్రి పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొన్ని ప్రాంతాలలో భవన నిర్మాణ వ్యర్థాలు ఉన్నాయని వాటిని తొలగించాలన్నారు.

మచిలీపట్నం నిర్మాణ పనులను ప్రారంభించిన వైఎస్ జగన్

ప్రారంభించింది. రామాయపట్నం, కాకినాడ సెజ్ పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. మూలపేట పోర్టు నిర్మాణ పనులకు వైఎస్ జగన్ ఇటీవలే శంకుస్థాపన చేశారు. ఇక తాజాగా మచిలీపట్నం ఓడరేవు పనులకు శ్రీకారం చుట్టారు.

దీని వార్షిక సామర్థ్యం 35.12 మిలియన్ టన్నులు. ఎగుమతి-దిగుమతుల కార్యకలాపాల కోసం నాలుగు బెర్థులను నిర్మిస్తారు. క్రమంగా వాటి సంఖ్యను 10కి పెంచుతారు. ప్రతి సంవత్సరం 115 మిలియన్ టన్నుల నిర్వహణ సామర్థ్యంతో ఈ పోర్ట్ రూపుదిద్దుకోనుంది. 24 నుంచి 30 నెలల వ్యవధిలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని జగన్ సర్కార్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీనివల్ల 25 వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందనే అంచనాలు ఉన్నాయి.

మచిలీపట్నం పోర్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ఏర్పాటు చేసింది. ఈ పోర్ట్ నిర్మాణానికి పిఐవిఎ 28వ లేదేన పర్యావరణ అనుమతులు లభించాయి. కార్గో రవాణా కోసం 216 జాతీయ రహదారిని కలుపుతూ ఆరున్నర కిలోమీటర్ల పొడవు గల నాలుగు లేన్ల హైవే, పెడన రైల్వే స్టేషన్ నుండి పోర్ట్ వరకు ఏడున్నర కిలోమీటర్ల మేర రైలు మార్గం అందుబాటులోకి రానుంది.

పోర్ట్ నిర్మాణ పనుల సందర్భంగా వైఎస్ జగన్.. సముద్రుడికి ప్రత్యేక పూజలు చేశారు. పర్యాటకం, పరిశ్రమల శాఖ మంత్రులు ఆర్ కే రోజా, గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మాణ పనులను వైఎస్ జగన్ స్వయంగా పర్యవేక్షించారు. అక్కడే ఏర్పాటు చేసిన మచిలీపట్నం పోర్ట్ నమూనాను పరిశీలించారు. అనంతరం బహిరంగ సభ వేదికకు తరలివెళ్లారు.

సీనియర్ నటుడు శరత్ బాబు కన్నుమూత!

తమిళ, కన్నడ సినీ పరిశ్రమలలో నటించారు. మొత్తం 220 పైగా సినిమాలలో నటించారు. హీరోగానే కాకుండా, విలన్ గా ను అనేక సినిమాలలో శరత్ బాబు విలక్షణ పాత్రలు పోషించారు. మంచి క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు.

1973లో రామరాజ్యం సినిమాతో తెలుగు సినిమా పరిశ్రమలోకి ప్రవేశించిన శరత్ బాబు చాలా హిట్ సినిమాలలో నటించారు.రామరాజ్యం, కన్నె వయసు, పంతులమ్మ, అమెరికా అమ్మాయి, చిలకమ్మ చెప్పింది, నీరాజనం, సీతాకోకచిలుక, ఓ భార్య కథ, సితార, అన్వేషణ, ఇది కథ కాదు, అపాత్రోధువుడు వంటి ఎన్నో సినిమాలలో శరత్ బాబు తన అద్భుతమైన నటనను ప్రదర్శించారు. ఆయన తన సినీ ప్రయాణంలో మూడు సార్లు ఉత్తమ సహాయ నటుడిగా నంది పురస్కారాలను అందుకున్నారు. ఇక ఆయన వ్యక్తిగత జీవితంలో మొదట రమాప్రభను పెళ్లి చేసుకున్నారు. ఆపై 1988లో ఆమెతో విడిపోయారు. మళ్ళీ శరత్ బాబు 1990 లో స్నేహా నంబియార్ ను పెళ్లి చేసుకున్నారు. ఆపై ఆమెకు 2011లో విడాకులు ఇచ్చారు.

ఉత్సాహంగా సమ్మర్ కోచింగ్ క్యాంపులు

సమ్మర్ పోస్టింగ్ లో పాల్గొన్న విద్యార్థులకు ఉడకబెట్టిన కోడిగుడ్డు, బిస్కెట్లు ప్యాకెట్టు, ఫేవర్ మిల్క్ తో పాటు టీ షర్టు అందించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో విద్యార్థుల కొరకు సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించడం శుభసరిబామని ఇటువంటి క్యాంపు ఏర్పాటు చేయడం జివిఎంసి మేయర్ కమిషనర్లు అభినందిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి కోవిడ్ ఈ సమ్మర్ క్యాంప్ జరగలేదని ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపుకు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, సమ్మర్లో టీవీ, ఐపాడ్, సెల్ఫోన్ లాంటి వాటిని దూరంగా ఉంచి ఉదయం విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగించేందుకు ఆటలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.

అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మక వెలుగు తీసేందుకు ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఎంత ఉపయోగపడుతుందని దాదాపు పదివేల మంది విద్యార్థులు ఈ జివిఎంసి పరిధిలో 333 సెంటర్లో పాల్గొంటారని వారందరికీ 15 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు

అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో పదివేల మందిని పిల్లలకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జివిఎంసి మేయర్ కమిషనర్లు అభినందించడం జరుగుతుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు విద్యార్థులను ఏదో ఒక క్రీడగా ఎంచుకునే విధంగా మాడాలన్నారు.

అనంతరం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఫోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు విద్యార్థిని ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, డిసిఆర్ ఎం.వి.డి. ఫణికుమార్, కార్యదర్శి సల్లనయ్య, డిఇఇ శ్రీనివాస్, జోనల్ కమిషనర్లు, వివిధ స్పోర్ట్స్ సంఘాల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 23-05-2023

రసజ్ఞత

గొప్ప చిత్రకళా ప్రదర్శనం నడుస్తోంది. సజీవంగా నిలబడి ఉందా అనిపించేంత అందమైన పడుచుపిల్ల బొమ్మను చాలా నిశితంగా పరిశీలిస్తున్నాడొకాయన. ఆ పిల్ల ఒంటిమీద బట్టలు లేవు. పచ్చని ఆకులు మాత్రం కప్పుకొంది. చూసి చూసి ఆయన భార్య, 'ఏం స్వామీ! శిశిరం వస్తేగాని అక్కడినుంచి కదిలిరాలా ఏమిటి?' అని ప్రశ్నించింది. చిన్నతనంలో మనం 'శిశిరంలో చెట్లు ఆకులు రాల్చుకు...' అని పెద్ద బాలశిక్షలో చదువుకున్నది గుర్తొస్తే, ఆమె ప్రశ్నలో చమత్కారం అర్థమై, ఎక్కడో గుండె లోతుల్లోంచి ఆనందం ఉబికి వస్తుంది.

రాముడి బొడ్డు కోస్తుంటే బ్రహ్మదేవుడు ఉలిక్కిపడ్డాడని రాశారు విశ్వనాథ! రాముడు మహావిష్ణువు అవతారం. విష్ణువు నాభికమలం నుంచి బ్రహ్మ ఉద్భవించాడు కాబట్టి, పునాదులు కదులుతుంటే బ్రహ్మ కంగారుపడ్డాడని అందులో ధ్వని. ఇది తెలిసేపరికి మనసులో కలిగే ఒకానొక అపురూపమైన స్పందన పేరే ఆనందం. రసజ్ఞత దానికి మూలం. సాహిత్య అధ్యయనం వల్ల కలిగే పరమ ప్రయోజనమిది.

సాహిత్యం మనిషిని సహృదయుణ్ణి చేస్తుంది. జీవితానికి రంగులద్దుతుంది. పూహలకు రెక్కలు తొడుగుతుంది. భావుకతను పెంచుతుంది. చదువులూ డిగ్రీలూ చేయలేని పని మనిషిని రసజ్ఞుణ్ణి చేయడం. అది సాహిత్యంవల్ల సాధ్యపడుతుంది.

'చదువది ఎంత గల్గిన రసజ్ఞత ఇంచుక చాలకున్న ఆ చదువు నిరర్థకం...' అనేశాడు భాస్కర శతకకారుడు. రసజ్ఞత అలవడకపోతే మనిషి తన జీవితంలో ఎన్నోరుచులు కోల్పోతాడు. అందుకే '...లే జవరాలు చెక్కుమీటిన వన వల్లు బాలకుడు దెందమునను కలగంగ నేర్చునే...?' అని నిలదీశాడు శ్రీనాథుడు. సాహిత్యంలో మజా ఎంత గొప్పదో, అది అనుభవించినవాడికే తెలుస్తుంది.

సాగరమథనంలో అమృతం పుట్టినట్లు, సాహిత్య మథనంలో మాధుర్యం పుట్టి మనిషికి జీవించిన క్షణాలను మిగిలిస్తుంది.

ప్రాచీనం కావచ్చు, ఆధునికం కావచ్చు. రచన గొప్పదనం సహృదయ పాఠకుడికి అది కలిగించే అనుభవ విశేషాన్ని బట్టి ఉంటుంది. ఆ అనుభవం పాఠకుడిలో ఎన్నో ప్రవృత్తులకు కారణమవుతుంది.

రామాయణాది ప్రాచీన కావ్యాల అధ్యయనం మనిషిని మంచి యోగ్యుడిగా చేస్తుంది. ఆధునిక రచన కన్యాశుల్కం చదవడం పూర్తయ్యేపరికి మనలోపలి గిరీశాన్ని మనం గుర్తించగలుగుతాం. అదీ సాహిత్య ప్రయోజనం!

పాలకడలిని చిలికినప్పుడు పుట్టుకొచ్చిన కాలకూట విషాన్ని జనహితం కోరి, మింగేయవయ్యా అని భర్తకు అనుమతి ఇచ్చింది సర్వమంగళ . '...మంగళ సూత్రమ్ము నెంత మది నమ్మనదో...' అన్నాడు పోతన్న. ఆ భావం ఇంకితే బందరాయి వంటి గుండెకాయ సైతం కరిగి నీరవుతుంది.

నీకవితాకన్న చాలా సొగసుగా ఉంది అన్నవారే '... మీదే కులము? అన్న ప్రశ్న వెలుయించి, చివుక్కున లేచి పోవుచో బాకున క్రుమ్మినట్లగును...' అని కవి మనసు విలవిల్లాడిందని తెలిస్తే మనకే గుండె కలుక్కుమంటుంది. '

' హృదయ సంబంధి' సాహిత్యం మనిషిలో కలిగించే సంస్కారాలకు ఇవి ఉదాహరణలు. మనిషితనానికి చిహ్నాలు.

వేసవికాలంలో ఒకోసారి పెడ్డగా సుడిగాలి రేగి, పొడవైన గుండ్రని దుమ్ము చక్రాలు ఏర్పడతాయి కదా! ఆ ఆకారాన్ని బట్టి కాబోలు, వాటిని 'ఎగిరే బావులు' అన్నాడు శ్రీకృష్ణ దేవరాయలు. నూతులు ఎగరడమేమిటయ్యా అంటే తమలోని నీళ్ళను సీ వేడి పూర్తిగా పీల్చేసింది మెఱ్ఱో అని సూర్యుడికి విన్నవించుకోవడానికి అవి ఆకాశంలోకి లేచాయి అన్నాడు. బుద్ధితో ఆలోచించి గ్రహిస్తే అహాఁ అనిపించే ఊహ అది. బాలరాముడు ఓంకారంలా ఉన్నాడు చూడండి అన్నారు విశ్వనాథ. బాసింపట్టు వేసుకుని కూర్చున్న బాలుణ్ణి పూహించుకుని, ఆ భంగిమను తెలుగు 'ఓం' అక్షరంతో పోల్చిచూస్తే ఆ దర్శనం మనకే లభిస్తుంది. ఇది 'బుద్ధిసంబంధి' సాహిత్యం తీరు.

'నన్నయ తిక్కనలు ప్రయోగించినంత గొప్పగా శబ్దాన్ని ఏ తెలుగు కవీ ప్రయోగించలేదు... మహారాజుకు నన్నయ గురువు... పెద్దన సార్వభౌముని ప్రాణస్నేహితుడు... శ్రీనాథుడు కవుల కవి... వేమన రెక్క ముడవని, భరత పక్షి, కాలాలు దాటి ఇంకా ఎగిరివస్తూనే ఉంది...' అయా కవుల జీవధాతువును పట్టిచ్చే ఈ విశ్లేషణ కృష్ణశాస్త్రిది. ఇది బుద్ధిగతమైన వివేచన. బుద్ధిసూక్ష్మతకు సూచన.

తిరువళ్ళిక్కేణ్ దేవాలయం ఏనుగుకు రోజులాగే ప్రసాదాన్ని అందించాడు తమిళ మహాకవి సుబ్రహ్మణ్య భారతి. ఆ రోజెందుకోగాని ఏనుగు తన తొండంతో భారతిని ఎత్తికొట్టింది. ఆయన మరణించిన రోజున మరో ప్రముఖ కవి వాలి విలపిస్తూ 'తమిళ చెరుకుగడను తిరువళ్ళిక్కేన్ ఏనుగు మింగేసింది' అన్నాడు. కృష్ణశాస్త్రి మరణించారని తెలిసి శ్రీశ్రీ 'అద్దం బద్దలైంది... రోదసి రోదించింది... సెల్లీ మళ్ళీ మరణించాడు... వసంతం వాడిపోయింది' అన్నాడు. ఇది గుండెల్లోంచి పొంగే స్పందన. రసజ్ఞతకు సూచన.

'ఎయ్యది హృదయము? అపూర్వం బెయ్యది?' అని అడిగి పూరుకోలేదు మనవాళ్ళు. అంటే హృదయ సంబంధి, బుద్ధి సంబంధితో సరిపెట్టుకోలేదు. '...ఎద్దాని వినిన ఎరుక సమగ్రమగున్' అనీ ప్రశ్నించారు. ఎరుక కలగడం సాహిత్యం తాలూకు పరమ ప్రయోజనం!

భారతీయ సాహిత్య అధ్యయనం గొప్ప ఉదాత్త లక్ష్యంతో కూడుకున్నది. నన్నయ్య వెలుగుతో, తిక్కన్న తెలుగుతో, పోతన్న ఎలుగుతో... కనీస పరిచయం లేకుండా 'నేను తెలుగువాణ్ణి' అని ఎవరైనా ఎలా చెప్పుకోగలరు?

ఆకోశవనంలో సీతాదేవిలా ఉంది ప్రస్తుతం తెలుగు భాష! ప్రాచీన భాష హోదాతో రాజయోగం అమరింది. చెర విముక్తికి దారి దొరికింది. పతన యోగాన్ని కూడా మనం పట్టిస్తే అగ్నిపునీత అయి లక్ష్యాన్ని చేరుకుంటుంది. తెలుగు భాష ఘనతను వివిధ కోణాల్లోంచి గ్రహించి అటు కవులూ, ఇటు భావుకులూ దాని వైభవాన్ని పునరుజ్జీవింపజేసే దిశగా కృషిచేస్తే అదే పదివేలు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

విందరు ప్రజలకు నేను WAT-TRS-OT-04-2023-24

పని పేరు మరియు ప్రదేశము: లాజిక్స్ లోకోషెడ్, విశాఖపట్నం వద్ద లాజిక్స్ లోకో మెయింట్స్ యొక్క పాంటోగ్రాఫ్ (మోడల్: AM12/IR01H/AM92/IR03H) పీఠర్ 2కరంగ్ 3 పనుత్కనాల కాలంపాటు నిర్వర్తించుట.

విందరు పాలువుకో ₹ 63,07,500/-.

బయానా: ₹1,26,200/-. విందరు పాలం ఖరీదు: ₹ 5,900/-. పని పూర్తి చేయు కాలం: మూడు సంవత్సరాలు.

విందరు మూగింపు తేదీ మరియు సమయము: 07.06.2023న 1500 గంటలు.

ఆ-విందరు దాఖలుచేయుటకు పూర్తి వివరాలు లభించు వెబ్సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRS), విశాఖపట్నం

PR-193/D/23-24

భారత రత్నమాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ చిరస్మరానీయుడు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకు వ్యాలీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతరత్న మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.పూలమాలలు వేసి. ఘన నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ అతివిప్పు.40. సంవత్సరం వయసులో. భారతదేశానికి ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. భారతదేశానికి. దశ. దిశాభావ్రస్సాంకేతిక రంగంలో ముందు అడుగు వేశారు 18. సంవత్సరము కలిగిన వ్యక్తికి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరిగింది ప్రజల కోసం తమిళనాడులో. మానవ బాంబు. ఉగ్రవాదుల చేతిలో మరణించడం చాలా దురదృష్టకరమని ఆవేదన చెందారు రాజీవ్ గాంధీ గారి కళలు ఆయన ఆశయాలు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

స్పందనకు 330 అర్జీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికాశుక్లా,జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, ఇంచార్జ్ డీఆర్వో, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, జెడ్పీ సీఈవో ఎస్.వి.వి. సత్యనారాయణబీ బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వీ.ఎస్. సుబ్బలక్ష్మిలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-330 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి తప్పనిసరిగా గడువులోపు సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు ప్రత్యేక కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో బీచ్ పరిశుభ్రత కార్యక్రమం

విజయనగరం: పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించకుండా ప్రతిఒక్కరూ పర్యావరణం పట్ల తమ బాధ్యత నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మిషన్ లైఫ్‌లో భాగంగా బీచ్‌ల పరిశుభ్రత కోసం చేపట్టిన స్వచ్ఛతా జన్‌భాగిదారీ - సాగరతీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగ మండలం చింతపల్లి సముద్రతీరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ ఆదివారం ఉదయం ప్రారంభించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామస్థులు, సచివాలయ సిబ్బంది, పలు పరిశ్రమలకు చెందిన ఉద్యోగులతో కలసి కలెక్టర్ స్వయంగా తాను కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను బీచ్ నుంచి తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. యీ సందర్భంగా మాట్లాడుతూ మిషన్ లైఫ్‌లో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేస్తూ పర్యావరణ సంబంధ అంశాలపై పలు కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. చింతపల్లిలో ఫిషింగ్ జెట్టి నిర్మిస్తున్నందున ఆ ప్రాంతంలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ తీరాన్ని పరిశుభ్రంగా రూపొందించినట్లయితే పర్యాటకంగా కూడా మంచి అవకాశాలుంటాయన్నారు.

ఈ సందర్భంగా కాలుష్యం నుంచి, వ్యర్థాల నుంచి సముద్రాలను రక్షించుకుంటామని, సముద్ర జీవులకు ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావం గురించి ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తామని, భూమిపై జీవించడానికి, సౌష్టవమైన, ఆరోగ్యకరమైన సముద్రం కూడా ముఖ్యమని గుర్తిస్తామని, స్థిరమైన, పర్యావరణ అనుకూలమైన జీవనశైలిని అవలంబిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ప్రతిజ్ఞ చేయించారు. తీరంలో వాక్ థాన్ నిర్వహించి కొంతదూరం నడిచారు. పర్యావరణ పరిరక్షణపై సిగ్నేచర్ క్యాంపెయిన్‌ను ప్రారంభించారు.

విజయనగరంకు చెందిన ఎం.పి. పాలమర్రి, మహేష్ ప్రాడక్ట్స్ సంస్థలు పర్యావరణ అనుకూలమైన పదార్థాలతో తయారు చేసిన ప్లేట్‌లు, గ్లాసులు, క్యారీ బ్యాగులు, స్ట్రాలు పరిశీలించారు. చెరకు పిప్పిని వినియోగించి ఈ వస్తువులను తయారుచేశామని ఈ పరిశ్రమల వ్యవస్థాపకులు సర్బత్ సింగ్, నారాయణ్ సింగ్ వివరించారు. హెచ్.బి.ఎల్., మైలాన్, ఎస్.ఎం.ఎస్.ఫార్మాస్యూటికల్స్, స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా, ఇండి ప్యారీ, మా మహామాయ పరిశ్రమల ప్రతినిధులు, మెరైన్ పోలీస్, సచివాలయ సిబ్బంది, మత్స్యశాఖ, అటవీ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ టి.సుదర్శనం, మత్స్యశాఖ జిల్లా అధికారి నిర్మలా కుమారి, తహశీల్దార్ ఐ.భాస్కరరావు, ఎంపిడిఓ జి.రామారావు, జిల్లా మత్స్య కార సహకార సంఘం అధ్యక్షుడు బర్రి చిన్నప్పన్న, సర్పంచ్ బి.ముసలి, నెల్లిమర్ల మునిసిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, ఎంపిటిసి మైలపల్లి తాత, మెరైన్ పోలీస్ ఇన్ స్పెక్టర్ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం భరణకం పంచాయితీ పరిధి బ బాపడపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాటశాల లో నాల్గవతరగతి చదువుతున్న విద్యార్థులు కట్టా లాస్య శ్రీ ,సమ్మంగి గుణశ్రీ లు ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాటశాల ,నబ్బవరం మరియు డా .బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాటశాల ,తాళ్లపాలెం లో సీట్లు సంపాదించారు.పాటశాల ప్రధానోపాధ్యాయిని టి .రాజశ్రీ విద్యార్థులను అభినందించారు .

పీరి కి పాటశాల ఉపాధ్యాయుడు కొరుపోలు గంగాధర్ శిక్షణ ఇచ్చి పరీక్షకు ప్రోత్సహించడం జరిగింది

తమ పిల్లలకు గురుకుల పాటశాలలో సీట్లు రావడము పట్ల తల్లితండ్రులు కట్టా శేషరావు ,సమ్మంగి చిన్నారావు లు సంతోషము వ్యక్తము చేశారు

20 వేలు ఆర్థిక సాయం అందించిన జనసైనికులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కలపాక గ్రామ పంచాయితీ పరిధి చిన్న స్వయంభూపరం గ్రామానికి చెందిన జన సైనికుడు తోట సెంటారావు ఇటీవలే కిడ్నీ సమస్యతో మరణించిన కారణంగా సోమవారం ఆయన పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగాకలపాక గ్రామ పంచాయితీ జనసేన పార్టీకి చెందినసమాజి సర్పంచ్ ఇండల రామారావు, మాజీ ఎంపీటీసీ సప్ప వెంకు నాయుడు, భీమరాజు అప్పారావు , రమేష్ జనసైనికులు 20వేలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు..

అక్కరమాని ఆరోగ్యంపై చర్చ్ లో ప్రార్థనలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్క రమాని విజయనిర్మల కు పాదయాత్రలో కాలుకు బలమైన గాయం కావడంతో ఆమె త్వరగా కోలుకోవాలని 9 వ వార్డు వైసిపి సీనియర్ నాయకురాలు నక్కని వాణి ఆధ్వర్యంలో పెదగదిలి లో గల హెూలీ చర్చ్ లో ఫాస్టర్ అరుణ్ పాల్ నేపథ్యంలో ఆమె ఎప్పటిలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అన్ని కార్యక్రమంలో పాల్గొనాలని నక్కని వాణి తోటి మహిళలు ప్రార్థనలు చేశారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఘనత దేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీకే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు, శ్రీకయన సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు తోట వానుదేవరావు అన్నారు.రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా అల్లిపురం, కెప్టెన్ రామారావు జంక్షన్ లోని రాజీవ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి తోట వానుదేవరావు మాట్లాడుతూ భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే అభివృద్ధి చేయగలదని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ తనయుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గడగడ లాడుతోందని అన్నారు.ఇందుకు కర్ణాటక ఎన్నికల ఫలితాలే తార్కాణమని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ బాటలో తనయుడు రాహుల్ గాంధీ పయనిస్తూ వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు చేస్తున్న ప్రచారంతో రాజకీయ వేడి పుట్టిందన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని త్వరలో నాలుగు రాష్ట్రాలకు(తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్)అసెంబ్లీలకు జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీకి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆర్. గురునాథరావు, వాసుపల్లి సత్తిబాబు, ఎస్. రవి, బి. రాజు, ఎల్. కనకరాజు, ఎన్. బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

హెచ్.ఐ.వితో జీవిస్తున్న వారి పట్ల ప్రేమ మరియు సంఘీభావం ప్రకటిద్దాం



విజయనగరం: ప్రపంచ వ్యాప్తంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వలన మరణించిన వారి స్మృత్యార్థం మరియు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ బాడితో కుటుంభాలకు మనముందరమూ అండగా ఉంటామని బరోసా ఇస్తూ ప్రతీ సంవత్సరము మే నెల 3వ ఆదివారమున క్రొవ్వొత్తులతో మౌన ప్రదర్శన నిర్వహించడమైనది. ఈ మౌన ప్రదర్శనలో ఈ సంవత్సరము "బలమైన సమాజాన్ని నిర్మించడానికి హెచ్.ఐ.వి. తో జీవిస్తున్న వారి పట్ల ప్రేమ మరియు సంఘీభావము విస్తరించుదాం" అనే నినాదంతో వైద్య మరియు ఆరోగ్య శాఖవారి అధికారులు మరియు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, విజయ పాజిటివ్ నెట్ వర్కు వారి ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారు పాల్గొని హెచ్.ఐ.వి/ఎయిడ్స్ తో మరణించిన వారికి అంజలి ఘటించడం జరిగినది.

ఈ సందర్భముగా అంతర్జాతీయ ఎయిడ్స్ క్రోవ్వోత్తుల సంస్మరణ దినమును విజయనగరంలో తే:21.05.2023న ఆదివారము సాయంత్రము గం.6.00లకు ఆర్.%ఉ%బి కూడలి నుండి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, విజయనగరం వారి కార్యాలయం వరకు నిర్వహించడమైనది. తదుపరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, విజయనగరం వారి కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో మౌన ప్రదర్శన చేయడమైనది. ఈ కార్యక్రమములో డా. టి. రామేశ్వరి ప్రభు, జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారివారి కార్యాలయము, విజయనగరంవారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి. వ్యాధి గ్రస్తులందరికీ వైద్య సేవలు అందుతున్నాయని వాటిని వారు వినియోగించుకోవాలని మరణాల శాతం తాగ్గాలని కోరారు. శ్రీ పి. బాలాజి, డి.పి.ఎం., జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ వారు మాట్లాడుతూ హెచ్.ఐ.వి వచ్చే అన్ని మార్గాలను అపి వేయాలని ప్రజలూ అందరూ అవగాహన తో ఉండాలని కోరారు, జిల్లాలో ఎన్..జి.ఓ.ల సహాయ సహకారములు కొనియాడారు మరియు ఎం.పద్మ, నెట్వర్కు ప్రెసిడెంట్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా హెచ్..ఐ.వి./ఎయిడ్స్ బాధితులకు నిరంతర సహయ సహకారములు అందిస్తున్న దాతలకు మరియు స్వచ్ఛంద సంస్థలకు సత్కరించడమైనది. తదుపరి 30 మంది హెచ్,ఐ,వి, బాధిత పిల్లలకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పౌష్టిక ఆహారము అతిథుల చేతుల మీదుగా అందించడమైనది. మరియు ఈ కార్యక్రమములో స్వచ్ఛంద సంస్థలు, వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది, పాజిటివ్ నెట్వర్కు, ఆర్.ఇ.ఎస్.,, లింకు వర్కరు (చైల్డ్ ఫండ్ ఇండియా), వై.ఆర్.జి. కేర్, ఐ.సి.టి.సి/ ఎ.ఆర్.టి/ క్రయ/ డి.ఎస్.ఆర్.సి. సిబ్బంది మొదలగు వారు ర్యాలీలో పాల్గొనడం జరిగినది.

రోజూ ఒకే సమయంలో ఆహారం ఎందుకు తినాలి?

సమయానికి ఆహారం తినాలని, తినే విషయంలో సమయపాలన పాటించాలని చాలా మంది చెబుతుంటారు. ఇలా రోజూ ఒకే సమయానికి ఆహారం తినడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెప్పే మాట. బరువు తగ్గడానికి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఈ సమయపాలన చాలా కీలకమని వైద్యులు చెబుతుంటారు.

రోజూ ఒకే సమయంలో ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో ఏం జరుగుతుంది..

రోజూ ఒకే సమయంలో తిండి కలిగే ప్రయోజనాలు: బరువు తగ్గడం: రోజూ ఒకే సమయంలో ఆహారం తీసుకోవండ వల్ల సులభంగా బరువు తగ్గొచ్చు. రెగ్యులర్ టైముకు తిన్నప్పుడు ఎంట్లోకి వెళ్లిన కొవ్వు నిల్వకాకుండా దానిని కరిగించడానికి శరీరం ప్రయత్నిస్తుంది. ఇలా బరువు తగ్గడానికి అవసరమైన కేలరీల లోటును సృష్టించడంలో సహాయపడుతుంది.

మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది: రెగ్యులర్ టైముకు తినడం కూడా మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఎక్కువ సమయం పాటు ఆహారం తీసుకోకపోతే రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. ఇది అలసట, చిరాకు, ఆకలి కోరికలకు దారితీస్తుంది. క్రమమైన వ్యవధిలో తినడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయిలు స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మూడ్‌ను, ఎనర్జీ లెవల్స్‌ను మెరుగుపరుస్తుంది.

దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది: క్రమమైన వ్యవధిలో తినడం వల్ల గుండె జబ్బులు, గుండెపోటు, టైప్ 2 డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. రెగ్యులర్ టైమ్‌కు తిన్నప్పుడు రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఇది వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

రోజూ ఒకే సమయంలో తినడం ఎలా ప్రారంభించాలి: లి భోజనం, స్నాక్స్ ఎప్పుడు తినాలో ఒక సమయం సెట్ చేసుకోవాలి. లి నిద్రలేచిన 30 నిమిషాల్లోపు బ్రేక్‌ఫాస్ట్ తినడానికి ప్రయత్నించాలి. మధ్యాహ్నం, అలాగే సాయంత్రం 6, 7 గంటల ప్రాంతంలో రాత్రి భోజనం చేయాలి. మధ్యలో ఆకలి వేస్తే పండ్లు, కూరగాయలు, గింజలు లాంటి ఆరోగ్యకరమైన చిరుతిండి మంచిది.

రోజూ సమయానికి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు: నిద్రను మెరుగుపరుస్తుంది. ఎనర్జీ లెవెల్స్ ను మెరుగుపరుస్తుంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటుంది. ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. జీవక్రియను పెంచుతుంది.

మీరు ప్రతిరోజూ మీ జుట్టును దువ్వినప్పుడు, మీ దువ్వెనలో వెంట్రుకల కుచ్చుల గురించి మీరు ఆందోళన చెందుతారు. మీరు ప్రతిరోజూ మీ బట్టలు మరియు మంచం మీద రాలిన వెంట్రుకలను కనుగొనవచ్చు. ఈ రోజుల్లో, జుట్టు రాలడం అనేది చాలా మంది ప్రజలు ఎదుర్కొంటున్న సాధారణ సమస్య. ఇది మహిళలకు పెద్ద సమస్య.

చాలా మంది వ్యక్తులు జుట్టు రాలడాన్ని నివారించడానికి వివిధ హెయిర్ మాస్క్‌లు, ఉత్పత్తులు, మందులు లేదా చికిత్సలను ప్రయత్నిస్తారు. అయితే మీరు చేయవలసిన మొదటి విషయం ఏమిటంటే జుట్టు రాలడానికి గల కారణాన్ని తెలుసుకోవడం. జుట్టు రాలడం అనేది ఒత్తిడి లేదా జీన్స్ లేదా కాలుష్యం వల్ల సంభవిస్తుందని మీరు అనుకోవచ్చు. అలాగే, విటమిన్ లోపం కూడా జుట్టు రాలడానికి కారణం కావచ్చు. విటమిన్ లోపం మరియు జుట్టు నష్టం మధ్య లింక్ ఈ వ్యాసంలో వివరంగా చూడవచ్చు.

జుట్టు రాలడం సమస్యకు వివిధ అంశాలు దోహదం చేస్తాయి. జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంతగా తెలియని కారకాలలో ఒకటి విటమిన్ మరియు మినరల్ లోపాలు. ఆరోగ్యకరమైన జుట్టును కాపాడుకోవడంలో విటమిన్లు మరియు ఖనిజాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మరియు వాటి అదనపు లేదా లోపం జుట్టు పెరుగుదలను ప్రభావితం చేస్తుంది మరియు జుట్టు రాలడానికి దారితీస్తుంది.

జుట్టు నష్టం మరియు విటమిన్లు 13 ముఖ్యమైన విటమిన్లు ఉన్నాయి. మరియు విటమిన్ B12 మరియు D3 లోపాలు ప్రధానంగా జుట్టు రాలడానికి కారణమవుతాయి. మీ జుట్టు మూలాలకు ఆక్సిజన్‌ను తీసుకువెళ్లే ఎర్ర రక్త కణాలు విటమిన్ B12 ద్వారా సులభతరం చేయబడతాయి.

మీ శరీరంలో తగినంత విటమిన్ B12 లేనప్పుడు, జుట్టు మూలాలు కొత్త జుట్టును సమర్థవంతంగా ఉత్పత్తి చేయలేకపోవచ్చు. ఈ కారణంగా, మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కోవచ్చు.

విటమిన్లు A,E మరియు C వంటి ఇతర విటమిన్లలో లోపాలు కూడా జుట్టు రాలడానికి దోహదం చేస్తాయి. విటమిన్ ఎ సెబమ్ ఉత్పత్తికి సహాయపడుతుంది. సెబమ్ అనేది స్కాల్ప్ ను తేమగా ఉంచి, జుట్టు పొడిబారకుండా మరియు పెళుసుగా మారకుండా నిరోధించే ఒక జిడ్డు పదార్థం. అలాగే, విటమిన్ ఇ ఒక గొప్ప యాంటీఆక్సిడెంట్, ఇది తలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

విటమిన్ సి కొరకు, కొల్లాజెన్ సంశ్లేషణకు ఇది ముఖ్యమైనది. ఇది జుట్టు మూలాలకు నిర్మాణాత్మక మద్దతును అందిస్తుంది. జీర్ణశయం నుండి ఇనుము శోషణలో విటమిన్ సి పాత్ర పోషిస్తుంది. అందువల్ల, మీ శరీరానికి విటమిన్ సి అవసరం. ముఖ్యంగా బరన్ లోపం వల్ల జుట్టు రాలిపోతుంది.

అధిక విటమిన్ డి మరియు జుట్టు నష్టం సాధారణంగా సూర్యరశ్మి నుండి విటమిన్ డి మనకు లభిస్తుంది. ఎండుకంటే చర్మం సూర్యరశ్మికి గురైనప్పుడు శరీరం ఉత్పత్తి చేసే పదార్థం. మీరు ఆరోగ్యకరమైన ఆహారాలు మరియు సప్లిమెంట్ల ద్వారా కూడా విటమిన్ డి పొందవచ్చు.

జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడంలో విటమిన్ డి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయినప్పటికీ, విటమిన్ డి సప్లిమెంట్లను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో కాల్షియం చేరడం జరుగుతుంది. దీంతో జుట్టు రాలిపోయే ప్రమాదం ఉంది.

ఖనిజాలను నిర్లక్ష్యం చేయవద్దు జుట్టు ఆరోగ్యానికి విటమిన్లు చాలా ముఖ్యమైనవి. అదే సమయంలో మీరు ఖనిజాలను నిర్లక్ష్యం చేయకూడదు. బరన్, జింక్, సెలీనియం మరియు మెగ్నీషియం జుట్టు ఆరోగ్యానికి ముఖ్యమైన కొన్ని ఖనిజాలు. సెలీనియం యాంటీఆక్సిడెంట్ల సంశ్లేషణలో సహాయపడుతుంది, ఇది జుట్టు మూలాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. ప్రోటీన్ సంశ్లేషణకు మెగ్నీషియం అవసరం. జుట్టు పెరుగుదలకు ఇది ముఖ్యం.

రక్తహీనతకు దారితీసే ఇనుము లోపం, జుట్టు మూలాలకు ఆక్సిజన్ సరఫరాను కూడా తగ్గిస్తుంది. ఇది జుట్టు రాలడానికి దారితీస్తుంది. శాఖాహార ఆహారంలో మరొక ఖనిజ లోపం జింక్. దీని లోపం వల్ల కూడా జుట్టు రాలిపోతుంది.

జుట్టు రాలడం చికిత్సకు చిట్కాలు విటమిన్లు మరియు మినరల్స్ అధికంగా ఉండే ఆహారాన్ని తినడం మీ జుట్టు ఆరోగ్యానికి మంచిది. మొదట మీరు జుట్టు రాలడానికి అసలు కారణాన్ని తెలుసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ప్రత్యేకంగా రూపొందించిన సప్లిమెంట్లను తీసుకోవడం ద్వారా, మీరు జుట్టు రాలడాన్ని నివారించవచ్చు మరియు మీకు అవసరమైన అన్ని విటమిన్లను పొందవచ్చు.

కానీ, వాటిని డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌పై మాత్రమే తీసుకోవాలి. ఎందుకంటే విటమిన్లు మరియు మినరల్స్ అధికంగా తీసుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి.

షుగర్ వ్యాధి గ్రస్తుల పాలిట వరం ఈ కూరగాయ

షుగర్ ఒక ప్రమాదకరమైన వ్యాధి. దీంతో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. షుగర్ ఒక నయం చేయలేని వ్యాధి. కానీ సరైన ఆహారం ,ఆరోగ్యకరమైన జీవనశైలి సహాయంతో ఈ వ్యాధిని అదుపులో ఉంచుకోవచ్చు. ప్రస్తుతం చెడు ఆహారపు అలవాట్లు, చెడు అలవాట్ల కారణంగా ఈ వ్యాధి చాలా మందిని తన గుప్పిట్లోకి తీసుకుంటోంది. షుగర్ నయం చేయలేని వ్యాధి కావచ్చు, కానీ దానిని అదుపులో ఉంచుకోవడం పూర్తిగా మీ చేతుల్లోనే ఉంది. మీ ఆహార కోరికలను నియంత్రించడం ద్వారా, మీరు ఈ వ్యాధిని సులభంగా ఎదుర్కోవచ్చు.

షుగర్ వ్యాధిగ్రస్తులు తమ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి ఫైబర్ , ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. బీన్స్ వంటి బ్లడ్ షుగర్ స్థాయిని నియంత్రించగల కొన్ని కూరగాయలు షుగర్ వ్యాధిని కంట్రోల్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. బీన్స్ డయాబెటిక్ రోగులకు సూపర్ ఫుడ్. అమెరికన్

డయాబెటిస్ అసోసియేషన్ ప్రకారం, బీన్స్ చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది చక్కెర స్థాయిని నియంత్రించడానికి కారణం. బీన్స్‌లో ప్రొటీన్ , ఫైబర్ కూడా పుష్కలంగా లభిస్తాయి.

డయాబెటిక్ రోగులకు బీన్స్ ఎందుకు ప్రయోజనకరంగా ఉంటాయి?

న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, పింటో బీన్స్, బ్లాక్ బీన్స్ లేదా రెడ్ కిడ్నీ, బీన్స్ తిన్న టైప్-2 డయాబెటిస్ ఉన్న రోగుల రక్తంలో చక్కెర పెరుగుదల కనిపించలేదు. బీన్స్ తిన్న 90, 120 , 150 నిమిషాల తర్వాత కూడా రక్తంలో చక్కెర స్థాయి తక్కువగా ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. బీన్స్‌లో ప్రొటీన్లు పుష్కలంగా ఉండటం వల్ల బ్లడ్ షుగర్ ఉన్న రోగులకు మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. వాటిలో ఫైబర్ కూడా గణనీయమైన స్థాయిలో ఉంటుంది. బీన్స్ బియ్యం లేదా బంగాళదుంపల కంటే ఎక్కువ ప్రొటీన్ కంటెంట్ కలిగి ఉంటుంది.

బీన్స్ ఎలా తినాలి?

వైద్యులు ప్రకారం, బీన్స్ అన్నం లేదా రోటీతో వడ్డించుకోవచ్చు. కొంతమంది దీనిని సైడ్ డిష్‌గా కూడా ఉపయోగిస్తారు. అంతే కాదు, బీన్స్‌ను సలాడ్‌లు, సూప్‌లు కూడా వాడుకోవచ్చు. అయితే, దీనిని పరిమిత పరిమాణంలో తీసుకోవడం అవసరం. బీన్స్ నుండి ఎక్కువ ప్రయోజనాలను పొందడానికి, వెల్లుల్లి , ఉల్లంతో కలిపి తినాలని కొందరు వైద్యులు అంటున్నారు.

చపాతీలు, దోసెలు ఎప్పుడూ గుండ్రంగా ఎందుకు ఉంటాయి?

భారతదేశంలో చపాతీ అత్యంత ముఖ్యమైన ఆహారం మరియు చాలా మంది భారతీయులు దీనిని తమ విందుగా తీసుకుంటారు. ఇవి మన రోజువారీ ఆహారంలో భాగం మాత్రమే కాదు, సులభంగా వండడానికి మరియు ఆరోగ్యకరమైన ఆహారం కూడా.

మనం రోజూ చపాతీలు తింటుంటాం, కానీ ఇంట్లో, పొపుల్లో చపాతీలు ఎక్కడ తిన్నా గుండ్రంగానే ఎందుకు ఉంటాయని ఎప్పుడైనా ఆలోచించారా.. చపాతీలు మరే ఆకారంలో ఉంటాయో మనం ఊహించలేము. ఎందుకు అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

వృత్తాకారానికి కారణాలు ఏమిటి?

చపాతీ వృత్తాకారంలో ఉండటానికి ప్రధాన కారణం ఏమిటంటే, పిండిని వృత్తాకారంలో చుట్టడానికి ఇది సులభమైన ఆకారం. రోలింగ్ పిన్ పనిని సులభతరం చేస్తుంది మరియు సమానంగా చుట్టిన అంచులతో వృత్తాకార ఆకారాన్ని రూపొందించడంలో సహాయ పడుతుంది. ఈ వృత్తాకార ఆకారం కూడా వంట విషయానికి వస్తే ప్రయోజనం ఉంటుంది. చపాతీ, దోసె వంటివి వృత్తాకారంలో ఉన్నందున,ఇవి అన్ని వైపులా సమానంగా కాలుతాయి.

మత విశ్వాసం కొన్ని మతపరమైన మరియు సాంస్కృతిక విశ్వాసాల ప్రకారం, సబ్బాత్ యొక్క గుండ్రని ఆకారం జీవితం మరియు మరణం యొక్క చక్రాన్ని సూచిస్తుంది. భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో, చపాతి అనేది మతపరమైన ఆచారాలలో భాగంగా దేవునికి సమర్పించబడుతుంది మరియు సమర్పణ మరియు త్యాగానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. అలాగే, చాలా ఇళ్లలో, మొదటి చపాతీని ఆవుకి ఆహారంగా అందించడం ఆచరణాత్మక మరియు పురాతన సంప్రదాయం. అలా చేయడం వల్ల మీ శుక్రుడు బలపడతాడని మరియు మంచి అవకాశాలను పొందడంలో మీకు సహాయపడుతుందని నమ్ముతారు.

శాస్త్రీయ కారణాలు మన మెదడులకు మరియు ముఖ్యంగా మన కళ్ళకు, పదునైన అంచుల కంటే సర్కిల్‌లను గుర్తించడం చాలా సులభం. దీని అర్థం గుండ్రని వస్తువులు చూడటం సులభం మరియు అందువల్ల ఉపయోగించడం సులభం. చిత్రాలను ప్రాసెస్ చేసే కంటిలోని భాగమైన పాలియా, సర్కిల్‌లను సెన్సింగ్ చేయడంలో వేగంగా ఉంటుంది. ఎందుకంటే పదునైన అంచులు వస్తువులు ప్రకాశవంతంగా కనిపిస్తాయి. వస్తువు గుండ్రంగా ఉంటే, అది తక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తుంది. అందువల్ల, అవి గమనించడానికి కంటికి హాని కలిగించవు. ఈ లాజిక్ దోసకు కూడా వర్తిస్తుంది.

'చపాతీ' అనే పదం హిందీ పదం 'చపాతి' నుండి వచ్చింది, దీని అర్థం 'గడి'. భారతదేశంలోని ప్రజలు ధాన్యాన్ని ఉపయోగించి తయారు చేయడం నేర్చుకున్న మొదటి వంటలలో చపాతీ ఒకటిగా చెప్పబడుతుంది, ఇది ఈ ప్రాంతంలో ప్రధానమైన ఆహారం.

చపాతీలు ప్రధానంగా గోధుమ పిండిని ఉపయోగించి తయారు చేస్తారు. ఈ రోజుల్లో, భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో, జోవరిని, బజ్రా, రాజగిర, రాగి, మాకి, బేసన్ వంటి వివిధ ధాన్యాలు మరియు గోధుమ పిండి మరియు శుద్ధి చేసిన పిండి మిశ్రమాన్ని ఉపయోగించి చపాతీలు తయారు చేస్తారు.

మొఘల్ యుగంలో, చపాతీలు 'తందూరి వంట' అని పిలువబడే ప్రత్యేకమైన వంట పద్ధతితో రూపాంతరం చెందాయి. తందూరి రోటీలు రాయల్ కోర్ట్‌లో విస్తృతంగా తయారు చేయబడ్డాయి మరియు వాటి స్మోకీ వాసన మరియు క్రంచీ ఆకృతికి ప్రసిద్ధి చెందాయి.

నల్ల గోధుమలతో ఆరోగ్యం పదిలం

షుగర్ పేషెంట్స్‌కు ఓ వరం.. ధరకూడా అధికమే



గత కొంతకాలంగా ఆరోగ్యపై శ్రద్ధ పెరిగింది. దీంతో ఖరీదుతో సంబంధం లేకుండా పోషకాలు ఇచ్చే ఆహారం తినడానికి ఆసక్తిని చూపిస్తున్నారు. దీంతో గత కొంతకాలంగా నల్ల గోధుమల వినియోగం ఎక్కువ అయింది. గోధుములంటే బ్రౌన్ కలర్‌లో ఉండేవి మాత్రమే కాదు.. నల్ల గోధుమలూ ఉంటాయి. అయితే ఈ నల్ల గోధుములు దర మామూలు గోధుమల ధర కంటే చాలా ఎక్కువ ఉంటుంది. అంతేకాదు పోషకాలు కూడా ఎక్కువ ఉంటాయి. ఇంకా చెప్పాలంటే ఈ నల్ల గోధుములు షుగర్ పేషెంట్స్ కు ఒక వరం వంటివి అని పోషకార నిపుణులు చెప్పారు. నల్ల గోధుమలతో తయారు చేసిన రొట్టెలను తీసుకుంటే రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయని పేర్కొన్నారు.

నల్లగోధుమలో పోషకాలు: నల్ల గోధుమలలో గ్లూటెన్ తక్కువగా ఉంటుంది. ఫైబర్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, బి విటమిన్, ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం, మాంగనీస్, జింక్, కాల్షియం, బరన్, కాపర్, పొటాషియం వంటివి అధికంగా ఉంటాయి. కనుక నల్ల గోధుమ పిండితో పుల్కా, చపాతీ, పరాఠా, బ్రెడ్ ఇలా ఏ రూపంలో ఉన్నా శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు అధికంగా అందుతాయి.

జీవక్రియ సమస్య నివారణకు.. ఈ నల్ల గోధుమల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, ఆంథోసైనిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు జీవక్రియ సమయంలో శరీరంలో విడుదలయ్యే ఫ్రీ రాడికల్స్ ని తగ్గిస్తాయి. దీంతో జీవక్రియ సమస్యలను నివారిస్తాయి.

క్యాన్సర్ నివారణకు : నల్ల గోధుమలు క్యాన్సర్‌ను నయం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయట. బరువును అదుపులో ఉంచుతుంది. రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను నియంత్రించే గుణం ఉందని పేర్కొన్నారు.

రోగనిరోధక శక్తి : నల్ల గోధుమల్లో శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో కడుపు నిండిన ఫీలింగ్ ఎక్కువసేపు ఉండడంతో త్వరగా ఆకలి వేయదు. బరువు తగ్గటానికి సహాయపడతాయి.

గుండె ఆరోగ్యం కోసం : నల్ల గోధుమలలోని అసంతృప్త కొవ్వు ఆమ్లాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తప్రవాహం బాగా సాగేలా చేసి గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

అదనపు కొవ్వును కరిగించడంలో : నల్ల గోధుమలు కాలేయంలోని అదనపు కొవ్వును కరిగింది. దీంతో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. అంతే కాదు కణజాలాలలో ట్రైగ్లిసరైడ్స్ స్థాయిలను తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.

రక్తహీనత నివారణకు : నల్ల గోధుమలలో ప్రొటీన్‌తో పాటు మెగ్నీషియం, బరన్ కూడా సమృద్ధిగా ఉంటాయి. నల్ల గోధుమ ఆహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనత సమస్య తగ్గుతుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఇచ్చే నల్ల గోధుమలను వారంలో రెండు సార్లు తినటానికి ప్రయత్నం చేయండి. అయితే బ్లాక్ వీట్ తో తయారు చేసిన ఉత్పత్తులు కూడా ఇంకా మార్కెట్ లో అందుబాటులో లేవు.

నల్ల గోధుమల వంట కొంచెం ఖర్చుతో కూడుకుంది. అంతేకాదు అనేక పోషక ప్రయోజనాలు ఉన్నాయి. దీంతో నల్ల గోధుమల ధర మార్కెట్‌లో సాధారణ గోధుమలతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది. సాధారణ గోధుమ ధర మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.2,000 ఉంటే.. నల్ల గోధుమ ధర క్వింటాల్‌కు రూ.7-8 వేల వరకు ఉంటుంది.

తరచూ అదే పనిగా వెక్కిళ్లు వస్తున్నాయా

మనిషి ఎంత ఆరోగ్యంగా ఉన్నా ఏదో ఒక సమస్య హఠాత్తుగా ఏర్పడి ఇబ్బంది పెడుతుంటుంది. ఇలాంటి సమస్యల్లో ఒకటి వెక్కిళ్లు. ఈ సమస్య ఎంత సాధారణంగా కన్పిస్తుందో అంత ప్రమాదకరం. కొందరికైతే ఏం చేసినా తగ్గదు. అదే పనిగా వెక్కిళ్లు వెంటాడుతూనే ఉంటాయి.

వెక్కిళ్లు అనేవి సహజంగా అందరికీ ఏదో ఒక సమయంలో ఎదురయ్యే సమస్యే. ఎవరికైనా ఎప్పుడైనా ఈ సమస్య ఉత్పన్నం కావచ్చు. గొంతు నుంచి ఆహారం దిగువకు దిగేటప్పుడు ఈ సమస్య ఏర్పడుతుంటుంది. ఇనే ఆహారం నెగెటివ్ ప్రభావం పెరిగినప్పుడు ఈ సమస్య వస్తుంటుంది. ఊపిరితిత్తుల మధ్యలో గ్యాప్ లేనందువల్ల మన శ్వాస జాయింట్స్ కుదుపుతుంటుంది. అందుకే సాధారణంగా అంజీర్, నల్ల మిరియాలు, జాంకాయలు, సాఫ్ట్ డ్రింక్స్, మద్యం వంటివి తీసుకున్నప్పుడు ఎక్కువగా వెక్కిళ్లు వస్తుంటాయి. అంటే కొన్ని రకాల ఆహార పదార్థాలు తిన్నప్పుడు వెంటనే వెక్కిళ్లు వస్తాయి. ఒకసారి వెక్కిళ్లు మొదలైతే వెంటనే ఆగవు. అదే పనిగా వస్తూ ఇబ్బంది పెడుతుంటాయి. అసలు వెక్కిళ్లకు కారణాలేంటో తెలుసుకుందాం..

వెక్కిళ్లు ఓ సాధారణ సమస్యే అయినా చాలా ఇబ్బంది పెడుతుంటుంది. చాలా అసౌకర్యంగా ఉంటుంది. అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వెక్కిళ్లకు పరిష్కారముంది. వెక్కిళ్లు వస్తుంటే..హెూమ్ రెమిడీస్ ద్వారా పరిష్కరించుకోవచ్చు. ముఖ్యంగా తరచూ వెక్కిళ్లు వస్తుంటే ఉదయం వేళ కార్బొనేటెడ్ సోడా తాగితే మంచి ఫలితాలుంటాయి. సోడా అనేది వెక్కిళ్లను నియంత్రించడంలో దోహదపడుతుంది.

వెక్కిళ్లు అనేవి అంతగా ప్రమాదకరం కావు. కానీ తీవ్ర అసౌకర్యం కల్గిస్తుంది. ఒకవేళ మీకు ఎక్కువ సమయం వెక్కిళ్లు బాధిస్తుంటే సహజంగానే శరీరం ఎక్కువ ఒత్తిడికి లోనవుతుంటుంది. ఇది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అందుకే వెక్కిళ్లు వచ్చినప్పుడు నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. అది కూడా శ్వాస పూర్తిగా పీలుస్తూ నీళ్లు తాగితే వెంటనే వెక్కిళ్లను నియంత్రించవచ్చు. శరీరంలో జరిగే కొన్ని అసౌకర్యాలు వెక్కిళ్ల రూపంలో బయటపడుతుంటాయి. చాలాకాలంగా వెక్కిళ్ల సమస్య వస్తుంటే తరచూ అదే పనిగా వెక్కిళ్లు వస్తుంటే మాత్రం వైద్య చికిత్స తీసుకోవడం ఉత్తమం. అప్పుడప్పుడూ ఈ సమస్య ఏర్పడితే మాత్రం హెూమ్ రెమిడీస్ ద్వారా నియంత్రించవచ్చు.

ఈవీఎంల భద్రతకు చర్యలు : కలెక్టర్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ తవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టరు వివరించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, కాకినాడ పట్టణ తహసీల్దార్ సీతాపతి రావు, కాకినాడ పట్టణ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రూ.2000 నోట్ల డిపాజిట్ రూ.50 వేలు మించితే పాన్ తప్పనిసరి: శక్తికాంత దాస్

దిల్లీ: నగదు నిర్వహణలో భాగంగానే రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటున్నామని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. 2016లో నోట్ల రద్దు తర్వాత వ్యవస్థలోకి వేగంగా నగదును చొప్పించడంలో భాగంగానే రూ.2,000 నోటును తీసుకొచ్చినట్లు వివరించారు. నోట్ల మార్పిడికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు సోమవారం మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు.

సెప్టెంబరు 30 నాటికి చాలా వరకు రూ.2,000 నోట్లు ఖజానాకు చేరతాయని తాము ఆశిస్తున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. నోట్ల మార్పిడి సమయంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటుందన్నారు. మార్పిడి కోసం బ్యాంకుల వద్ద ప్రజలు హడావుడి పడాల్సిన అవసరం లేదని సూచించారు. నాలుగు నెలల సమయం ఉందని గుర్తు చేశారు. ప్రజలు దీన్ని సీరియస్‌గా తీసుకొని నోట్లన్నీ వాపస్ చేస్తారనే ఉద్దేశంతోనే అంత సమయం ఇచ్చామని తెలిపారు. కొందరు వ్యాపారులు గతకొంత కాలం నుంచే రూ.2,000 నోట్లను తిరస్కరిస్తున్నారన్నారు. ఉపసంహరణ ప్రకటన తర్వాత అది మరింత ఎక్కువై ఉంటుందని పేర్కొన్నారు.

రూ.50,000 కంటే ఎక్కువ మొత్తంలో చేసే డిపాజిట్లకు పాన్ సమర్పించాలనే నిబంధన ఇప్పటికే ఉన్నట్లు దాస్ గుర్తు చేశారు. ఆ నిబంధన రూ.2,000 నోట్ల డిపాజిట్లకూ వర్తిస్తుందని స్పష్టం చేశారు. బ్యాంకుల్లో నోట్ల మార్పిడి ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. రూ.2,000 నోట్ల స్థానంలో ఇతర నోట్లను ఇచ్చేందుకు తగినంత నగదు అందుబాటులో ఉంచామన్నారు. ఉపసంహరణ వల్ల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చాలా తక్కువని తెలిపారు. చలామణిలో ఉన్న కొన్నిలో రూ.2,000 నోట్ల వాటా కేవలం 10.18 శాతం మాత్రమేనని వెల్లడించారు. రూ.1,000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టనున్నారని వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని కొట్టిపారేశారు.

గుర్తింపు కార్డులు లేకుండా డిపాజిట్లను అనుమతిస్తే.. నల్లధనాన్ని ఎలా గుర్తిస్తారనే ప్రశ్నకు దాస్ స్పందించారు. డిపాజిట్ విషయంలో ఇప్పటికే అవలంబిస్తున్న నిబంధనలనే రూ.2,000 నోట్ల డిపాజిట్లకూ వర్తింపజేయాలని బ్యాంకులకు సూచించినట్లు తెలిపారు. పెద్ద మొత్తంలో అయ్యే డిపాజిట్లను తనిఖీ చేసే అంశాన్ని ఆదాయ పన్ను శాఖ చూసుకుంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో బ్యాంకులకు నిర్దిష్టమైన నిబంధనలను ఉన్నాయని.. వాటినే ఇప్పుడూ అమలు చేస్తాయని స్పష్టం చేశారు.

రామనారాయణంలో ఉచిత ఆర్చరీ శిక్షణా తరగతులు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణ ప్రాంగణం రామనారాయణంలో ఉచిత ఆర్చరీ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతీ రోజూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు, ప్రతీరోజూ సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల 30 నిమిషాల వరకు ఉచిత ఆర్చరీ(ధనుర్విద్య) శిక్షణా తరగుతులు జరుగుతున్నాయని, ఆసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధనుర్విద్య జిల్లా శిక్షకులు, సీతానగరం పీఈటీ గాంధీ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. పూర్తి వివరాలను తెలుసుకోవడానికి 93470 17144, 9494553333 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

కథలు వినడం, చదవడం ద్వారా భావ వ్యక్తీకరణ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు కథలు వినడం, చదవడం ద్వారా భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు అలవాడతాయని బాల మందిరం వ్యవస్థాపక అధ్యక్షులు అంగర గోపాలకృష్ణ (కృష్ణ శ్రీ) అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం 15వ రోజు అయిన 22 5 2023 సోమవారం నాడు కథలు -భావవ్యక్తీకరణ అంశంపై కృష్ణ శ్రీ అవగాహన కల్పించారు. కథలు భాషాభివృద్ధికి, భావవ్యక్తీకరణకు దోహదపడతాయని విద్యార్థులు కథా సాహిత్యం చదవాలని కోరారు.

శ్రీమతి గునుపూడి సావిత్రి ప్రసాద్ విద్యార్థులకు చక్కని కథలు వినిపించి ఆనంద పరవశులను చేశారు. డ్రాయింగ్ మాస్టారు పి వీరబాబు విద్యార్థులకు చిత్రలేఖనంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత గ్రంథాలయంలో బాలసాహిత్యం పుస్తకాలతో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను బాలబాలికలు ఆసక్తితో తిలకించారు.

ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ముసంపాక శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

బెంగళూరులో భారీ వర్షానికి టెకీ దుర్మరణం

భానురేఖ

ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి బెంగళూరు వణికిపోయింది. ఈ వానల కారణంగా భానురేఖారెడ్డి (23) అనే టెకీ ప్రాణాలను కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా తేలప్రోలుకు చెందిన ఆమె కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి ఆదివారం మధ్యాహ్నం బెంగళూరుకు చేరుకున్నారు. కేఆర్ పురానికి చేరుకునే సమయానికి వర్షం తీవ్రమైంది. ముందుకు వెళ్లేలోగా అక్కడి అండర్‌పాస్‌లోకి ఒక్కసారిగా నీరు చొరబడింది. నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడం, కారు బయటకు వచ్చేలోగా నీరు నిండిపోయింది. కారులో అరుగురు చిక్కుకున్నట్లు గుర్తించిన పోలీసులు, బెస్కాం సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగారు. వారిని బయటకు తీసి అనుపత్రికి తరలిస్తుండగా భానురేఖ మరణించారు. ఆమె కుటుంబసభ్యులను సెయింట్ మార్థాస్ ఆసుపత్రిలో చేర్పించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె కుటుంబసభ్యులకు రూ. 5 లక్షల పరిహారాన్ని ప్రకటించారు. వర్షం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రానున్న రోజులలో ఇలాంటి సమస్యలు ఎదురు కాకుండా తీసుకోవలసిన చర్యలపై నగర పోలీసు కమిషనర్ ప్రతాపరెడ్డి, పాలికె కమిషనర్ తుషార్ గిరినాథ్‌లతో ఆయన చర్చించారు. బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో భానురేఖ ఉద్యోగిని. ఉద్యోగం రామముందు హైదరాబాద్‌లో ఉండే వారు. ఆమె తండ్రిది గన్నవరం మండలం వీరవసినిగూడెం. భానురేఖారెడ్డి అమ్మతో కలిసి అమ్మమ్మ వాళ్ల ఇంట్లోనే పెరిగినట్లు బంధువులు తెలిపారు.

కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచింది

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపుపై ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్, ఉచిత రేషన్, నిరుద్యోగ భృతితో కూడిన ఆప్ మేనిఫెస్టోతోనే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని చెప్పారు. ఇటీవలి ఉత్తరప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ఆప్ నాయకులను ఉద్దేశించి కేజ్రీవాల్ మాట్లాడారు.

దేశ రాజకీయాల ముఖచిత్రాన్ని మార్చడంలో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించిందని కేజ్రీవాల్ అన్నారు. "కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ మేనిఫెస్టోని అనుసరించడంతోనే కాంగ్రెస్ విజయం సాధించింది. కాంగ్రెస్ మా పార్టీ నుంచి ప్రేరణ పొందింది" అని చెప్పుకొచ్చారు.

"మేము మా మేనిఫెస్టోలో ఉచిత విద్యుత్, నిరుద్యోగ భృతి, ఉచిత రేషన్ వంటి హామీలు ఇచ్చాం. కాంగ్రెస్ కర్ణాటక ఎన్నికల ప్రచారంలో అవే వాగ్దానాలను చేసింది. ఇతర పార్టీలు కూడా విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై దృష్టి సారించాయి" అని అన్నారు.

మే 4, 11 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లో రెండు దశల్లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. వీటిలో మూడు నగర పాలికల వైస్‌పర్సన్ స్థానాలు, అరు నగర పంచాయతీ చైర్ పర్సన్ స్థానాలు, ఆరు నగర నిగమ్ కౌన్సిలర్ స్థానాలతోపాటు పలు వార్డులను ఆప్ గెలుచుకుంది. గెలుపొందిన ఆప్ నాయకులను కేజ్రీవాల్ అభినందించారు.

అవినాష్‌కు సుప్రీంలో చుక్కెదురు



అవినాష్ వర్సస్ సీబీఐ ఎపిసోడ్ ఆసక్తికర మలుపులు తీసుకుంటోంది. సీబీఐ కర్నూలులో మోహరించింది. సీబీఐ రాకతో అవినాష్ అభిమానులు పెద్ద సంఖ్యలో కర్నూలుకు తరలి వచ్చారు. ఆస్పత్రి ముందు బైఠాయించారు. వైసీపీ ఎమ్మెల్యేలు అక్కడకు వస్తున్నారు. సీబీఐ ముందడుగు వేస్తే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని వైసీపీ నేతలు కీలక వ్యాఖ్యలు చేసారు. సుప్రీం కోర్టులో అవినాశ్ బెయిల్ పిటిషన్ దాఖల చేసారు. అక్కడ సుప్రీంకోర్టు ముఖ్య సూచన చేసింది.

కర్నూలులో ఉత్కంఠ : కర్నూలు ఆస్పత్రిలో ఎంపీ అవినాశ్ తల్లి చికిత్స తీసుకుంటున్నారు. అక్కడే ఎంపీ అవినాశ్ ఉన్నారు. విచారణకు హాజరు కాకపోవటంతో సీబీఐ అధికారులు కర్నూలు చేరకోవటంతో ఉత్కంఠ మొదలైంది. వైసీపీ నేతలు, శ్రేణులు కర్నూలు ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ రోజు విచారణకు రావాల్సి ఉన్న అవినాశ్ సీబీఐకి లేఖ రాసారు. తన తల్లి ఆరోగ్య కారణాలతో తనకు విచారణకు హాజరయ్యేందుకు వారం రోజుల సమయం ఇవ్వాలని కోరుతూ లేఖ రాసారు. అటు సుప్రీంకోర్టులో మరోసారి బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. అందులో రెండు అంశాలను పేర్కొన్నారు. తెలంగాణ కోర్టులో జూన్ 5 న బెయిల్ పిటిషన్ పైన విచారణ జరిగే వరకు అరెస్ట్ లేకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

సుప్రీంకోర్టు కీలక సూచన : మరో అభ్యర్థనగా హైకోర్టులో తదుపరి వెకేషన్ బెంచ్ ముందు విచారణ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే ముందస్తు బెయిల్ పిటిషన్ విచారించలేమని వెకేషన్ బెంచ్ తోసిపుచ్చింది. మెన్షన్ లిస్టులో ఉంటేనే విచారణ చేయగలమని స్పష్టం చేసింది. దీంతో, మెన్షన్ నింగ్ రిజిస్ట్రార్ సుకలమని సంజయ్ కరోల్ ధర్మాసనం సూచన చేసింది. అవినాష్ కోసం సీబీఐ కర్నూలు వచ్చిందనే సమాచారంతో పెద్ద సంఖ్యలో పులివెందుల, కడప నుంచి వైసీపీ శ్రేణులు కర్నూలు చేరుకుంటున్నారు. కార్యకర్తలు అవినాశ్ ఉన్న ఆస్పత్రి ఎదుట బైఠాయించారు. కర్నూలు జిల్లా వైసీపీ నేతలు ఆస్పత్రి వద్దకు వస్తున్నారు. ఆస్పత్రిలోకి రాకపోకల పైన పోలీసులు నిఘా పెట్టారు. సమీపంలో ఎటువంటి లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

వైసీపీ నేతల వ్యాఖ్యలు : ఇదే సమయంలో వైసీపీ నేత ఎస్వీ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు. సీబీఐ ముందడుగు వేస్తే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని వ్యాఖ్యానించారు. ఆస్పత్రికి వైసీపీ శ్రేణులు భారీగా చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. తన తల్లి ఆరోగ్యం మెరుగుపడ్డాక అవినాష్ రెడ్డి సహకరిస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు తాము సీబీఐకి విజ్ఞప్తి చేస్తున్నామని ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పారు. సీబీఐ అడుగుల పైన కర్నూలులో ఉత్కంఠ కొనసాగుతోంది. జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో సీబీఐ అధికారులు సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. అటు అవినాశ్ తల్లి ఆరోగ్యం పైన హెల్త్ బులెటిన్ విడుదల అయింది. కర్నూలు కేంద్రంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు..అటు న్యాయ పోరాటం నడుమ అవినాష్ ఎపిసోడ్ లో ఎప్పుడు ఏం జరుగుతుందనే ఉత్కంఠ కొనసాగుతోంది.

నెమలిని టార్చర్ పెట్టి చంపిన యువకుడు

నెమలిని టార్చర్ పెట్టి చంపేసిన ఓ యువకుడి వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. నెమలి ఈకలు ఒక్కొక్కటిగా తొలగిస్తూ ఆ మూగజీవానికి నరకం చూపించాడా యువకుడు. బాధ తాళలేక చివరకు అది మరణించింది. ఈ దారుణ ఘటన మధ్యప్రదేశ్‌లోని కట్నీ జిల్లాలో వెలుగు చూసింది. వీడియో చూసిన నెటిజన్లు యువకుడిపై ఆగ్రహంతో ఊగిపోయారు. అతడికి కఠిన శిక్ష వేయాలంటూ పోలీసులను డిమాండ్ చేశారు. వీడియోలో కనిపించిన బైక్ ఆధారంగా నిందితుడిని అతుల్‌గా గుర్తించినట్టు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ తెలిపారు. అయితే, అరెస్ట్ చేసేందుకు వెళ్లినప్పుడు ఇంట్లో అతడు లేదని చెప్పారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని, అతడి ఆచూకీ తెలియగానే తమకు సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించినట్టు తెలిపారు.

యూపీ గోరఖ్ నాథ్ ఆలయంలో 9 విగ్రహాలకు యోగీ ఆదిత్యనాథ్ ప్రాణప్రతిష్ట

యూపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ తన స్వస్థలం, గోరఖ్ నాథ్ ఆలయంలో ఓ కీలక కార్యాన్ని పూర్తి చేశారు. ఈ ఆలయంలో 9 విగ్రహాలకు యోగీ ప్రాణప్రతిష్ట చేశారు. రెండు దశల్లో జరిగిన ఈ కార్యక్రమంలో రెండో దశ ఆదివారం పూర్తి చేశారు. ఈ నెల 8, 15 తేదీల్లో రెండు దశల్లో మొదలైన ఈ విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిన్నటితో ముగిసింది. ఇందులో సీతారాముల విగ్రహాలతో పాటు పలు విగ్రహాలు ఉన్నాయి.

గోరక్షా పీఠాధిపతి హోదాలో ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గోరఖ్ నాథ్ ఆలయంలో కొత్తగా నిర్మించిన ఆలయాల్లో ఈ విగ్రహాలను ప్రతిష్ఠించారు. భాగవత పఠనం మధ్య లక్ష్మీనారాయణ మహాయజ్ఞం నిర్వహించి యోగీ ఈ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమం కోసం శుక్రవారమే గోరఖ్ నాథ్ ఆలయానికి చేరుకున్న యోగీ ఆదిత్యనాథ్.. ఆదివారం కల్లా శాస్త్రబద్ధంగా దీన్ని పూర్తి చేశారు.

ఈ సందర్భంగా వాసపీఠంలో యోగీ ఆదిత్యనాథ్ ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు. అలాగే ఈ ఆలయాలు, విగ్రహాలు నిర్మించిన శిల్పులు, ఆర్కిటెక్ట్ లు, ఇతర నిపుణులు, అధికారుల్ని యోగీ ఆదిత్యనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో ప్రజలు శుభసంతోషాలతో వర్ధిల్లాలని యోగీ ఈ సందర్భంగా దేవతల్ని వేడుకున్నారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా ఈ కార్యక్రమాలు సాఫీగా సాగిపోవడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆలయాలన్నింటినీ పరిశుభ్రంగా ఉంచాని అధికారుల్ని యోగీ ఆదేశించారు.

అరకు కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణకు ఆదివాసీల నుండి విశేష స్పందన.!

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ వైర్ పర్సన్ మరియు అరకు వెళ్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచిపెంట శాంత కుమారి ఆధ్వర్యంలో గిరిజనులకు న్యాయం కోసం అనంతగిరి మండల కేంద్రం సంత వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం. వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు. వైసిపి నాయకులు ప్రభుత్వ అధికారులు. గిరిజనులకు గిరిజన ప్రజానీకానికి హక్కులు చట్టాలు తొలగిస్తూ గిరిజనులకు మోసం చేస్తున్నరు. రాష్ట్ర ప్రభుత్వం గత మార్చి నెల 24వ తేదీన బోయా.బెంతు ఓరియా గిరిజనేతరులకు గిరిజన కులంలో చేర్చడానికి అసెంబ్లీ తీర్మానాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నుండి ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ డిమాండ్ చేస్తున్నాము. గిరిజన హక్కులు చట్టాల కోసం ప్రస్తుత వైసిపి పార్టీ ఎంపీలు. జడ్పిటిసిలు. ఎమ్మెల్యేలు. ఎంపీ గార్లు స్పందించక పోవడం దురదృష్టకరము. దీనికి న్యాయం కోసం గౌరవ భారత దేశ రాష్ట్రపతి గా రికి. గౌరవ భారత దేశ. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి వారికి మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారికి. గిరిజనుల తరపున న్యాయం కోసం సంతకాల సేకరణ ద్వారా అసెంబ్లీ తీర్మానని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంచాడి కృష్ణ కాంగ్రెస్ పార్టీ అదివాసీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కిల్లో.రామ కృష్ణ. అరకు వెళ్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాంగిగంగాధర్ అరకువేలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్చార్జి జంపారంగి వెంకట్ బాబు. ఆదివాసీ విభాగం మండల ప్రధాన కార్యదర్శి జన్ని బాబురావు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పాంగి శాంతి రావు తదితరులు పాల్గొన్నారు.

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

ప్రశ్న భగవాన్! మరచిన దానిని జ్ఞాపకం తెచ్చుకోవడానికి ఒక్కోసారి చాలా కష్టపడవలసి వస్తుంది. ఎందుకని?

మహర్షి

ఒక్కోసారి ఏదో జ్ఞప్తికి తెచ్చుకోవడానికై తల్లక్కిందులు పడ్డా లాభం ఉండదు. కాని ఊరకే శాంతంగా ఎటువంటి గొడవా లేక కూర్చొని ఉండగా అకస్మాత్తుగా మెఱుపులాగా ఆ ఆలోచన వస్తుంది.

మఱచిన దానినే జ్ఞప్తికి తెచ్చుకోవడానికి మనస్సు కలతలేనిదిగా(ప్రశాంతంగా) ఉండవలెను.

జిరాయితీ భూముల లాండ్ పుల్లింగ్ సమస్యను పరిష్కరిస్తా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి చెర్లోపలి ఖండం జిరాయితీ భూముల ల్యాండ్ పుల్లింగ్ సమస్యను ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు తెలిపారు. సోమవారం స్థానిక వివి రమణ రైతు భారతిలో సంబంధిత రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 16 సంవత్సరములు నుండి పెండింగ్ లో ఉన్న తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయమని రైతులు కోరగ .రైతుల ఉద్దేశించి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ కొందరు పుడా అధికారులు నిర్లక్ష్య వైఖరి వలన ఈ ప్రాజెక్టుకు అంతరాయం కలిగిందని అన్నారు .50 ఎకరములు భూమి యజమానులు తమ భూములను 16 సంవత్సరాల కిందట డెవలప్మెంట్ నిమిత్తం తమ పుడా వారికి జి పి ఏ రిజిస్ట్రేషన్ చేసి అప్పగించారన్నారు. ఈ భూములను స్వాధీనం చేసుకొని లేఔట్ అభివృద్ధి పనులకు సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు .ఆ పరిస్థితుల్లో వైస్ చైర్మన్ కోటేశ్వరరావు వచ్చి ప్రాజెక్టును నిలుపు చేశారని తెలిపారు. గత ఐ.ఏ.ఎస్. అధికారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టును చేపట్టారని పాత అధికారులను నిందించడం మొదలుపెట్టారు .బాధ్యత రహితంయైన ,అతని అభ్యంతరం లు వలన రైతులు తీవ్రంగా నష్టపోయారు

ప్రాజెక్టు ఆగిపోయింది. తమ భూములను రైతులకు తిరిగి అప్పగించ గలదా అని దాడి వీరభద్రరావు సదరు వైస్ చైర్మన్ ను ప్రశ్నించగా సరి అయిన చర్యలు తీసుకోలేదు .తర్వాత వచ్చిన వైస్ చైర్మన్ రామిరెడ్డి కి సమస్యలను వివరించగా ఈ ప్రాజెక్టు విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తూ దీనివలన రైతులకు ,పుడా కు కూడా లాభదాయకంగా ఉంటుందని కాబట్టి ప్రాజెక్టును కొనసాగించుటకు అనుమతులు ఇవ్వమని 18 నెలలు క్రిందట ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. దీనిపై పట్టణ అభివృద్ధి శాఖ అధికారులు ఇంతవరకువరకు అనుమతిని గాని వివరణ గాని ఇవ్వలేదు ఈ విషయాన్ని టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి గారి ద్వారా ముఖ్యమంత్రి

దృష్టికి తీసుకొని వెళ్తామని ప్రాజెక్టు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని వీరభద్రరావు రైతులకు హామీ ఇచ్చారు. ప్రాజెక్టు నిర్వహణ కోసం 10మంది రైతులతో ఒక కమిటీని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలోవిల్లూ రి రాము, బుద్ధ రమణాజి కొలంతాల నీలిమ భాస్కర్ కొణతాల రమణా అప్పారావు, కర్రి దివాకర్ రావు, బుద్ధ బాపు నాయుడు, సెంటకోట సూర్యప్రకాశరావు, కాంట్రేగుల విశ్వేశ్వరరావు, బీశెట్టి కృష్ణ అప్పారావు, కాంట్రేగుల నూకరాజు, కొణతాల పవన్, కర్రి రాము, కాంట్రేగుల జగ్గప్పారావు, కాంట్రేగుల రామప్పారావు, కొణతాల శ్రీకాంత్, తదితర రైతులు పాల్గొన్నారు.

నిప్పుల కొలిమిలా ఢిల్లీ

45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

దేశ రాజధాని ఢిల్లీలో ఎండలు దంచి కొడుతున్నాయి. నగరం నిప్పుల కొలిమిలా మారింది. పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటాయి. నజఫ్ గఢ్ లో అదివారం మధ్యాహ్నం 46.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇప్పటి వరకు ఇదే అత్యధిక ఉష్ణోగ్రత అని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో పాటు మరో మూడు చోట్ల అదివారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించారు. దీంతో అధికారులు హీట్ వేవ్ అలర్ట్ జారీ చేశారు. జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ఎండపూట బయటకు రావొద్దని హెచ్చరించారు.

పలుచోట్ల ఆకాశం మేఘావృతమై గంటకు 25 నుంచి 35 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. శనివారం ఢిల్లీలో పగటి పూట కనిస ఉష్ణోగ్రత 23.2 డిగ్రీలు నమోదు కాగా, గరిష్ఠంగా 40.4 డిగ్రీలు నమోదయ్యాయని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ఈ నెల 24 (బుధవారం) నుంచి ట్రోణి ప్రభావంతో వాతావరణం చల్లబడుతుందని, మూడు నుంచి నాలుగు రోజుల పాటు మేఘాలు ఆవరించి చిరుజల్లులు కురుస్తాయని వివరించారు.

వీరంతా ఏకమైతే ఎన్నికల్లో జరిగేదిదే

అమరావతిపై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు..!

ఏపీలో ఎన్నికల పొత్తులు..ఫలితాల పైన సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. అమరావతి పైన సీఎం జగన్ ఆసక్తి కర అంశాలను ప్రస్తావించారు. ఈ నెల 26న అమరావతిలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అమరావతిలో సామాజిక అన్యాయం చేసారని వ్యాఖ్యానించారు. మూడు రాజధానులు వద్దని మూడు అన్ని ప్రాంతాలను చంద్రబాబు అవమానించారని మండిపడ్డారు. పెత్తందార్ల వ్యవస్థకు చంద్రబాబు ప్రతీక గా నిలుస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

పోర్టు పనులకు శంకుస్థాపన : ముఖ్యమంత్రి జగన్ బందరు పోర్టు పనులకు శంకుస్థాపన చేసారు. చంద్రబాబు, దత్తపుత్రుడు కలిసి ఏకమైతే..మంచి చేసిన చరిత్ర ఎన్న మీ బిడ్డ ఎన్నలక్షల్లో గెలవటమే కష్టమని ప్రచారం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. మంచి చేసామని చెప్పి ఓట్లు అడితే పరిస్థితి

లేద్దారు, కుట్ర,కుతంత్రాలను నమ్ముకుంటున్నారని ఫైర్ అయ్యారు. వీరంతా ఏకమై ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా చూపించగలరన్నారు. ఇప్పటి వరకు రెండు లక్షల 10 వేల కోట్ల మేర పేదలకు మంచి అందించామని వివరించారు. ప్రతీ ఇంటికి మంచి జరిగిందని భావిస్తే మీరంతా సైనికులుగా మారి అండగా నిలవాలని ముఖ్యమంత్రి కోరారు. చంద్రబాబుకు మానవత్వమే లేకుండా పోయిందన్నారు. పేదలకు చంద్రబాబు సెంటు భూమి కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. అమరావతిలో పేదలకు అవకాశం లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.

అమరావతిపై వ్యాఖ్యలు : బందరు పోర్టు విషయంలో నిర్లక్ష్యం చేసారని ఆరోపించారు. ఇక్కడ పోర్టు రాకపోతే అమరావతికి డిమాండ్ వస్తుందని అంచనా వేసారని వివరించారు. అమరావతిలో సామాజిక అన్యాయం జరిగిందన్నారు. ఈ నెల 26న అమరావతిలో 50 వేల మందికి ఇంటి స్థలాలు ఇస్తున్నామని ప్రకటించారు. తోకలు కత్తిరిస్తామని బీసీలను అవమానించిన చంద్రబాబు..పేదలకు స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తుంటే చంద్రబాబు అవమానించేలా మాట్లాడారని ధ్వజమెత్తారు. పేదలకు ఇచ్చే ఇంటి స్థలాలను సమాధి కట్టుకొనే స్థలాలతో పోల్చారని ఆగ్రహం వ్యక్తం చేసారు. వీరు పేదలకు మంచి చేసామని చెప్పి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. దత్త పుత్రుడిని నమ్ముకుంటారని ఎద్దేవా చేసారు.

వారంతా కలిస్తే ఓడిస్తారట : రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాలోని పేదలకు ఏమాత్రం ప్రవేశం లేని ఒక గేటెడ్ కమ్యూనిటిని గవర్నమెంట్ డబ్బుతో కట్టుకోవాలని చుట్టూ ఒక భారీ రియల్ ఎస్టేట్ ద్వారా లక్షల కోట్లు గడించాలని చంద్రబాబు స్కెచ్ వేసారని సీఎం జగన్ ఆరోపించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు సెంట్ భూమి కూడా ఇవ్వలేదన్నారు. ఒక్కరికి కూడా ఇల్లు కట్టించలేదని చెప్పారు పేదలకు మీ బిడ్డ ఇళ్ల స్థలాలు ఇస్తుంటే రాష్ట్రవ్యాప్తంగా కోర్టుల్లో కేసులు వేయించారని చెప్పుకొచ్చారు. ఇళ్ల పట్టాల పంపిణీని అతిదారుణంగా అడ్డుకుంటున్న ట్రోహ చంద్రబాబు అంటూ సీఎం జగన్ మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో మంచి జరిగిందా లేదా అనేది గుండెల మీద చేతులు వేసుకొని ఆలోచించాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు.

మహిళ హత్య..

భర్తే హంతకుడు: ఎస్పీ మలికాగార్గ్

ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెళ్లపాడుకు చెందిన కోట రాధ(35) హత్యకేసును పోలీసులు చేదించారు. భార్య రాధను తానే హత్య చేశానని అమె భర్త మోహన్ రెడ్డి పోలీసు విచారణలో అంగీకరించినట్టు ఎస్పీ మలికాగార్గ్ వెల్లడించారు. ఈ మేరకు ఈ హత్యకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వివరించారు.

ఎస్పీ మాట్లాడుతూ.. "ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెళ్లపాడు గ్రామ శివారులో ఈ నెల 17వ తేదీ రాత్రి కోట రాధ హత్య జరిగింది. రాధ భర్త మోహన్‌రెడ్డి పక్కా పథకంతోనే భార్యను హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. రాధ తన చిన్ననాటి స్నేహితుడైన కేశిరెడ్డి కి.. తన భర్త ద్వారా పలు దఫాలుగా రూ.80 లక్షల వరకు రుణంగా ఇప్పించారు. కాశిరెడ్డి ఈ రుణం చెల్లించకపోగా కోర్టులో ఐపీ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగాయి. దీంతో మోహన్‌రెడ్డి మరో నంబర్ తీసుకొని కాశిరెడ్డి చేస్తున్నట్లుగా భార్య రాధతో చాటింగ్ చేస్తూ వచ్చాడు. క్రమంగా భార్యపై మోహన్‌రెడ్డికి అనుమానం మరింత పెరిగింది.

ఈ క్రమంలో ఈ నెల 17వ తేదీన మోహన్‌రెడ్డి రాధకు మెసేజ్ చేశాడు. తీసుకున్న డబ్బులో కొంత చెల్లిస్తానని కాశిరెడ్డి పేరిట భార్యతో చాటింగ్ చేశాడు. అమెను కనిగిరి రప్పించి కారులో ఎక్కించుకొని వెళ్లి ఊరి శివారులో గొంతుకు చున్నీ బిగించి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని జిల్లెళపాడు గ్రామశివారులో పడేసి అమెపై కారును ఎక్కించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించి పరారయ్యాడు" అని ఎస్పీ తెలిపారు.

అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేస్తాం.!

సరిహద్దు, ఉత్తరాది రాష్ట్రాల నుండి తెలంగాణా రాష్ట్రానికి వచ్చే అక్రమ మద్య రవాణాను అరికట్టేందుకై రాష్ట్ర పోలీసులు, ఎక్సయిజ్, రైల్వే, ట్రాన్స్పోర్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని డీజీపీ అంజనీ కుమార్ సూచన చేసారు. తెలంగాణా రాష్ట్రానికి ఇతర రాష్ట్రాలనుండి వచ్చే అక్రమ మద్యం రవాణా నిరోధంపై డీజీపీ అంజనీ కుమార్ సమీక్షా సమావేశం డీజీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అక్రమ మద్యం తయారీ, గుడుంబా లని నివారించామని, అయితే ఇతర రాష్ట్రాలనుండి అక్రమంగా వచ్చే మద్యం రవాణాను అడ్డుకోవాలని అన్నారు.

మద్యం అక్రమరవాణాకు పాల్పడితే కఠిన చర్యలు..:ఇప్పటివరకు కొందరు ఇచ్చే సమాచారం ప్రాతిపదికపై అక్రమ మద్యం రవాణాదారులపై చర్యలు తీసుకుంటున్నామని, ఇదే కాకుండా వివిధ శాఖల మధ్య మరింత సమన్వయంతో అక్రమ రవాణాను పటిష్టంగా నివారించవచ్చని పేర్కొన్నారు. డీజీపీ చేసిన సూచనపై ఏకీభవిస్తూ, గవర్నమెంట్ రైల్వే పోలీస్ కూడా పూర్తి సహకారం అందిస్తుందని రైల్వేస్ అడిషనల్మ్ డీజీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. 2014 నుండి తెలంగాణా రాష్ట్రంలో అక్రమమద్యం నివారణకై 27,883 మందిపై కేసులు నమోదు చేసినట్టు సీఐడీ విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్ వెల్లడించారు.

తెలంగాణ చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం..:ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా మద్యం రవాణా చేసే 161 మందిపై కేసులు నమోదు చేశామని అన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ప్రధానంగా ఢిల్లీ, చండీగఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్గఢ్, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్ ల నుండి అక్రమంగా మన రాష్ట్రానికి రవాణా అవుతోందని తెలిపారు. తరచుగా అక్రమాలకూ పాల్పడే 15 మందిపై పీడీ చట్టాన్ని కూడా అమలు చేసామని పేర్కొన్నారు. అయితే, గతంతో పోల్చితే ప్రాహిబిషన్ ఎక్సయిజ్ కేసులు గణనీయంగా తగ్గాయని తెలియచేసారు. ప్రాహిబిషన్ ఎక్సయిజ్ శాఖ కమిషనర్ సర్వరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, ధరల్లో వ్యత్యాసం ఉండడం వల్ల గోవా, హర్యానా,

చండీగఢ్ లనుండి అధికంగా అక్రమ మద్యం వస్తోందని పేర్కొన్నారు. ఇది ఒక వ్యవస్థీకృతమైన నేరంగా మారిందని అన్నారు.

రాష్ట్ర ఆదాయంపై గణనీయమైన ప్రభావం..:దీనివల్ల రాష్ట్ర ఆదాయంపై గణనీయమైన ప్రభావం చూపుతోందని చెప్పారు. కర్ణాటక, గోవా రాష్ట్రాలనుండి వచ్చే పర్యాటకులు అక్రమంగా మద్యాన్ని తెస్తున్నారని, అంతర్ రాష్ట్ర బస్సులు, టూరిస్ట్ వాహనాల ద్వారా వస్తోందని తెలిపారు. దీనితోపాటు, నాగ్ పూర్- బల్లార్షా, నిజామాబాద్ రైల్వే మార్గాల్లో కూడా అత్యధికంగా వస్తోందని వివరించారు. పోలీస్, ట్రాన్స్పోర్ట్, రైల్వే పోలీస్, రాష్ట్ర పోలీసులు ఈ అక్రమ మద్యం రవాణా నివారణలో కలసి పనిచేయాలని కోరారు. సరిహద్దు రాష్ట్రాలతోపాటు, పంజాబ్, చండీగఢ్, గోవా, ఢిల్లీ తదితర రాష్ట్రాలనుండి అక్ర మ మద్యం రవాణా చేసే వారిని గుర్తిం చి, వారి జాబితా సిద్ధం చేశామని ఇంట లెజెన్స్ డీజి కార్తికేయ వెల్లడించారు.

అభిప్రాయాలు వెలుబుచ్చిన పోలీసు ఉన్నతాదికారులు..:ఈ సమావేశంలో ఎక్సయిజ్ శాఖ జాయింట్ కమిషనర్ సయ్యద్ ఖురేషి,ఆర్పీఎఫ్ కమాండెంట్ దెబాస్మితా బెనర్జీ, రైల్వేస్ ఎస్.పి షేక్ సలీమా, ఎస్.పి లు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, స్నిగ్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రాహిబిషన్, ఎక్సయిజ్ శాఖ కమిషనర్ సర్వరాజ్ అహ్మద్, అడిషనల్ డీజీ రైల్వేస్ శివధర్ రెడ్డి, సీఐడీ విభాగం ఏడీజీ మహేష్ భగవత్, శాంతి భద్రతల విభాగం ఏడీజీ సంజయ్ కుమార్ జైన్, ఐజి షా నవాజ్ కాసీం, ఇంటలిజెన్స్ డీఐజి కార్తికేయ తదితరులు హాజరయ్యారు.

కిసాన్ క్రాంతి ఎఫ్.పి.ఓ ద్వారా మామిడి పండ్ల స్టాల్స్ ఏర్పాటు



విజయనగరం: కలెక్టరేట్ ప్రాంగణంలో కిసాన్ క్రాంతి ఎఫ్.పి.ఓ. ద్వారా ఏర్పాటు చేసిన మామిడి పండ్ల స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జె.సి. మయూర్ అశోక్ సందర్శించారు.

ఎఫ్.పి.ఓ. ద్వారా రైతుల నుండి మామిడి పండ్లను సేకరించి అపార్టుమెంటు సముదాయాల్లో విక్రయిస్తున్నట్లు ఎఫ్.పి.ఓ ప్రతినిధులు తెలిపారు. ఎఫ్.పి.ఓ. రైతు సభ్యులు రసాయనాలు వాడకుండా పండించిన ఈ మామిడి పండ్లను స్టాల్స్ ద్వారా అపార్టుమెంటు సముదాయాల్లో నేరుగా విక్రయించడం వల్ల రైతులకు మంచి లాభం చేకూరుతుందని, అదేవిధంగా వినియోగదారులకు కూడా మంచి మామిడి పండ్లను అందిస్తున్నామని తెలియజేశారు. నాబార్డు సహకారతో ఏర్పాటు చేసిన ఎఫ్.పి.ఓ.ల ద్వారా రైతులు పండించిన పంటలకు సరైన ధర కల్పించడం జరుగుతుందని తెలిపారు.

కలెక్టర్, జె.సి.లు స్టాల్ నుండి మామిడి పండ్లను కొనుగోలు చేసారు. ఎఫ్.పి.ఓ.ను సంస్థాగతంగా బలోపేతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నాబార్డు డిడియం నాగార్జున, వ్యవసాయ శాఖ జె.డి వి.టి. రామారావు, డి.ఆర్.డి.ఎ. పిడి కళ్యాణ్ చక్రవర్తి తదితర్లు పాల్గొన్నారు.

ప్రముఖ సినీ నటులు చంద్రమోహన్ పుట్టినరోజు (మే 23)

చంద్రమోహన్ గా పేరొందిన మల్లంపల్లి చంద్రశేఖర్ 23 మే 1943 న కృష్ణా జిల్లా పమిడి ముక్కల గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు మల్లంపల్లి వీరభద్ర శాస్త్రి, శాంభవి. చంద్రమోహన్ బాపట్లలో అగ్రికల్చర్ బి ఎస్సి పూర్తిచేసి ఏలూరు లో కొంతకాలం ప్రభుత్వ ఉద్యోగం చేశారు. సినిమాల్లో నటించాలనే ఆసక్తి తో ఉద్యోగాన్ని వదిలిపెట్టి, ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. 1966 లో రంగులరాట్నం చిత్రంతో ఈయన సినీ ప్రస్థానం ఆరంభమైంది. హీరో గా మొదలుపెట్టిన ప్రస్థానం, హాస్య నటుడిగా, ఆ పైన గుణ చిత్ర నటుడిగా స్థిర పరచింది. ధరించే పాత్రలను ఆకళింపు చేసుకుని వైవిధ్య భరితంగా ఆ పాత్రలలో నటించి, ఆ పాత్రే మనకు గుర్తుండి పోయేలా చేయడం అతనికే సాధ్యమైన విద్య. ఇక 'సంపూర్ణ రామాయణం' లో భరతునికి తల్లి కైక పట్ల ఆగ్రహాన్ని ప్రదర్శించిన తీరు ప్రశంసనీయం. కొత్త

హీరోయిన్ లకు లక్కీ హీరో గా చంద్రమోహన్ ను పేర్కొంటారు. 'సిరిసిరి మువ్వ' లో జయప్రద, 'పదహారేళ్ళ వయసు' లో శ్రీదేవి తమ నట జీవితం ప్రారంభంలో చంద్రమోహన్ తో నటించి తరువాత తారాపథంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. 'యశోద కృష్ణ' లో నారదునిగా నటించారు. సోషియో ఫాంటసీ 'అదిత్య 369' లో వికటకవి తెనాలి రామకృష్ణుడు గా హాస్యం కురిపించారు. సినీ పరిశ్రమలో ఎన్ని మార్పులొచ్చినా స్థితి ప్రజ్ఞతతో తనను తాను విశ్లేషించుకుంటూ అవేశకావేశాలకు లోనూ కాక, పరిశ్రమ లోని వారందరి చేత మంచి నటుడిగా, మంచి మనిషిగా గుర్తింపు పొందిన వ్యక్తి చంద్రమోహన్. తరువాత కాలంలో హీరో, హీరోయిన్ తండ్రి పాత్రలకు తన నటనతో మంచి గుర్తింపు తెచ్చారు. 600 పై చిలుకు చిత్రాల్లో నటించి ఇంకా నటన కొనసాగిస్తున్న నటుడు. 'నిన్నే పెళ్ళాడుతా' లో అయిల్ పుల్లింగ్ మూర్తి గా మాటలు లేకుండా ముఖాభినయంతో, 'ముగ్గురు మిత్రులు' చిత్రంలో హీరో శోభన్ బాబు ను కాపాడే పొట్టి లాయర్ గా, 'అల్లుడు గారు' చిత్రంలో నాయిక శోభన కు అద్దె మొగుడుగా వీరిని సెటప్ చేసే అతని చేత ఉలవలు బస్తా అనిపించుకునే లాయర్ గా, 'పంచాక్షరి' లో పంచాక్షరి అనుష్క, తండ్రి శంకర నారాయణ గా, 'పౌర్ణమి' చిత్రంలో ఇద్దరు కూతుళ్లు త్రిష, భార్మీ లకు తండ్రిగా నాట్య గురువుగా, 'డార్లింగ్' చిత్రంలో ఆహుతి ప్రసాద్ స్నేహితునిగా, వయసు పెరిగాక లభించిన ప్రతి పాత్రకు పరిపూర్ణ న్యాయం చేసిన విశిష్ట విలక్షణ నటుడు చంద్రమోహన్. ఈయన 2005 లో అతనొక్కడే సినిమా కోసం ఉత్తమ కారెక్టర్ నటుడిగా నంది పురస్కారం పొందారు. ఈయన భార్య పేరు జలంధర. ఈమె మంచి రచయిత్రి. కొన్ని కథా సంకలనాలు విడుదల చేశారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ల 9499833108.

జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 33 ఫిర్యాదులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సమస్యలను చట్ట పరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు."స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు ఆయన సూచించారు. సోమవారం

పోలీసు స్పందన కార్యక్రమానికి 33 ఫిర్యాదు లలో అస్తి తగాదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదు దారులు

సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో దగ్ధమైన పశువుల పాక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలో నూకాంబిక అమ్మవారి గుడి సమీపంలో లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ఎదురుగా రమణమ్మ అనే రైతు పశువుల పాక పశు వుల దాన గడ్డి అగ్ని ప్రమాదం లో దగ్ధ అయ్యాయి. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న దాడి రత్నాకర్ వెంటనే వెళ్లి సంఘటన స్థలాన్ని సందర్శించారు. అధికారులు ఎమ్మార్వో ఇతరుల అధికారులతో మాట్లాడి పరిహారం పై చర్చించారు. నష్టపరిహారం అయిదు వేల రూపాయలు ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 80 వార్డు ఇన్చార్జ్ కొణతాల నీలిమ భాస్కర్, ఫైర్ ఆఫీసర్, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందనలో వచ్చిన దరఖాస్తులు ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా తప్పక పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుకు జవాబు ఇచ్చే క్రమంలో స్పష్టంగా, నిర్ణీత సమయం దాటకుండా జవాబులు పంపించాలన్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 216 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

తిరుమలలో బాగా తగ్గిన భక్తుల రద్దీ

ఇటీవల భక్తుల తాకిడితో కిటకిటలాడిన తిరుమల పుణ్యక్షేత్రంలో ప్రస్తుతం రద్దీ సాధారణ స్థితికి చేరుకుంది. స్వామివారి దర్శనం కోసం భక్తులు 4 కంపార్ట్ మెంట్లలో వేచి ఉన్నారు. శ్రీవారి సర్వదర్శనానికి 6 గంటల సమయం పడుతోంది. నిన్న స్వామివారిని 84,539 మంది భక్తులు దర్శించుకున్నారు.

నిన్న ఒక్కరోజే వెంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.72 కోట్లు లభించింది. 39,812 మంది భక్తులు తలనీలాల మొక్కు సమర్పించుకున్నారు.

ఈ - చలానాలు రద్దు చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆటో డ్రైవర్లకు ఆర్థిక భారమైన పోలీస్ ఈ చలానాలు రద్దుచేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్ని కృష్ణ కు వినతిపత్రం సమర్పించారు . ఈ ధర్నా ఉద్దేశించి ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐటియుసి) అనకాపల్లి జిల్లా కన్వీనర్ కోన. లక్ష్మణ, మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లపై ఉన్న పాత పోలీస్ ఈ చలానాలను రద్దుచేసి డ్రైవర్లకు జీవనోపాధి కల్పించాలని కోరారు. పెరిగిన డీజల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆటో డ్రైవర్లపై ప్రభుత్వం కన్ను ఎర్ర చేయడం తగదన్నారు. వాహన మిత్ర పేరుతో రూ.10 వేలు ఇచ్చి పోలీస్ ఈ చలానాలు, రవాణా శాఖ అధికారులు అక్రమ కేసులు పెట్టి సంవత్సరానికి ఒక్కో ఆటో డ్రైవర్ నుంచి రూ.50వేలు గుంజు తున్నారని మండిపడ్డారు. డ్రైవర్ల పై ఆర్థిక భారాలు వేస్తూ విడుదల చేసిన జీవో 21ని, లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లపై 25 నుంచి 30 శాతం పన్నులు పెంచుతూ విడుదల చేసిన జీవో 31ని నిలుప చేయాలి భారీగా పెంచిన టోల్ ప్లాజా ఫీజులను, డీజల్, పెట్రోలు వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై. ఎన్. భద్రం,నాయకులు త్రిరామ దాసు. అబ్బులు, ఆటో సంఘం నాయకులు ఒమ్మి. సైదులు,సెద్దిరెడ్ల. నాగేశ్వర రావు,వెంకటేష్, అది, రాజేష్, కె. వి. రమణ, పాల్గొన్నారు.

'పేద' పాసైతే చాలు.. 'పోస్టల్'లో 12వేలకు పైగా పోస్టులు

దిల్లీ: నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. తపాలా శాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. దేశ వ్యాప్తంగా వివిధ పోస్టల్ సర్కిళ్లలోని బ్రాంచి పోస్ట్ ఆఫీసుల్లో 12,828 గ్రామీణ డాక్ సేవక్ ఖాళీల భర్తీ చేయనున్నారు. పదో తరగతిలో సాధించిన మార్కులతో మెరిట్ ఆధారంగా ఈ నియామకాలు చేపట్టనున్నారు. ఎంపికైనవారు బ్రాంచ్ పోస్టు మాస్టర్(బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్(ఏబీపీఎం) హోదాల్లో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అసక్తి ఉన్నవారు మే 22 నుంచి జూన్ 11లోగా https://india-postgdsonline.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ నోటిఫికేషన్ ప్రకారం మొత్తం 12,828 ఖాళీలను భర్తీ చేయనుండగా.. వీటిలో ఏపీలో 118, తెలంగాణలో 96 చొప్పున పోస్టులు ఉన్నాయి.

అర్హతలివే.. అభ్యర్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించినవారై ఉండాలి. ఇందులో మ్యాథ్స్, ఇంగ్లిష్, స్థానిక భాష ఉండటం తప్పనిసరి. ఏపీ, తెలంగాణకు చెందినవారు తెలుగు సబ్జెక్టు పదో తరగతి వరకు చదవడం తప్పనిసరి. కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు సైకిల్ తొక్కడం రావాలి.

వయో పరిమితి: అభ్యర్థులు జూన్ 11, 2023 నాటికి 18-40 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసులో సడలింపు ఉంది.

బీపీఎం పోస్టులకు నెలకు వేతనం రూ.12,000 - రూ.29,380బీ ఏబీపీఎం పోస్టులకు రూ.10,000 - రూ.24,470 చొప్పున చెల్లిస్తారు.

ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌వెమెన్‌లకు దరఖాస్తు రుసుం లేదు. మిగిలిన అభ్యర్థులు రూ.100 చెల్లించాలి.

బ్రాంచ్ పోస్టు మాస్టర్ పోస్టుకు ఎంపికైనవారు సంబంధిత బ్రాంచ్ కార్యకలాపాలు పర్యవేక్షించాలి. పోస్టల్ విధులతోపాటు ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంకు వ్యవహారాలూ చూసుకోవాలి. రికార్డుల నిర్వహణ, అన్‌లైన్ లావాదేవీలు, రోజువారీ కార్యకలాపాలు సజావుగా సాగేలా, ఉత్తరాలు పంపిణీ జరిగేలా చూసుకోవాలి. తపాలాకు సంబంధించిన మార్కెటింగ్ వ్యవహారాలూ చక్కబెట్టాలి. టీమ్‌లీడర్‌గా సంబంధిత బ్రాంచ్‌ను నడిపించాలి. పోస్టల్ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంటుంది.

ఇకపోతే, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఉద్యోగంలో చేరినవాళ్లు స్థాంపులు/ స్టేషనరీ విక్రయాలు, ఉత్తరాల పంపిణీ జరిగేలా చూడాలి. ఇండియన్ పోస్టు పేమెంట్ బ్యాంకుకు సంబంధించిన డిపాజిట్లు, పేమెంట్లు, ఇతర లావాదేవీలను చక్కబెట్టాలి ఉంటుంది. బ్రాంచ్ పోస్టుమాస్టర్ నిర్దేశించిన పనులు పూర్తి చేయాలి. వివిధ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉంటుంది.

జగనన్నకు చెపుదాం-స్పందన కు జిల్లా అధికారులే హాజరు కావాలి

విజయనగరం: సోమవారం నిర్వహించే జగనన్నకు చెపుదాం స్పందన కు జిల్లా అధికారులే హాజరు కావాలని క్రింది స్థాయి అధికారులను పంపవద్దని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం నిర్వహించే జేకేసి కి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ఏ అధికారి కూడా సోమవారం ఎలాంటి సమావేశాలు, సమీక్షలు, పర్యటనలు చేయరాదని, అనుమతి లేకుండా జేకేసి కు గైర్హాజరు అయితే చార్జ్ మెమో లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమం లో పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అనే ప్రతిజ్ఞ డి.ఆర్.ఓ చదువగా అధికారులంతా అనుసరించారు.

సోమవారం స్పందన వినతులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జే.సి మయూర్ అశోక్, ఆర్.డి.ఓ సూర్యకళ, డి.ఆర్.ఓ గణపతిరావు, డిప్యూటీ కలెక్టర్లు పద్మలత, సుదర్శన దొర, సూర్యనారాయణ తదితరులు స్వీకరించారు. మున్సిపల్ శాఖ కు 7, హౌసింగ్ కు 7, గ్రామ వార్డ్ సచివాలయ శాఖకు 10,డి.ఆర్.డి.ఎ కు 7, అందగా అత్యధికంగా రెవిన్యూ శాఖకు 119 వినతులు అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి అందాయి.

అసంతృప్తి వినతుల పై సమీక్షించిన కలెక్టర్ :

జగనన్నకు చెపుదాం కార్యక్రమం ఈ నెల 9 నుండి ప్రారంభం అయ్యిందని, ప్రారంభం నుండి నేటి వరకు అందిన దరఖాస్తులలో సుమారు 50 శాతం అర్జీదారులకు కాల్స్ చేయగా అందులో 50 శాతం వరకు సంతృప్తి చెందినట్లు సమాధానం వచ్చిందని మిగిలిన వారు అసంతృప్తి చెందడానికి గల కారణాలేమిటని కలెక్టర్ ప్రశ్నించారు. ముఖ్యంగా హౌసింగ్, పంచాయతి రాజ్ , మున్సిపల్, పోలీస్ మొదలైన శాఖలకు చెందిన దరఖాస్తులలో అర్జీదారు అసంతృప్తి కనపడుతోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి కేసు ను సమీక్షించి కారణాలను అడిగారు. సుళువుగా పరిష్కరించగలిగే వినతులను కూడా సరిగ్గా పరిష్కరించని వారికి చార్జ్ మెమో లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పూర్తిగా పరిష్కరించిన తర్వాతనే ఫోన్ కాల్ చేయాలని అన్నారు. ఒకే రకమైన వినతులు మళ్ళీ మళ్ళీ వచ్చినా, ఒకే ప్రాంతం నుండి మళ్ళీ మళ్ళీ వచ్చినా వాటి పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారి పర్యటనలో సచివాల యాల్లో పెండింగ్ వినతులను, పరిష్కారాల విధానాన్ని పరిశీలించాలని తెలిపారు.

జివిఎంసిలో "స్పందన"కు 78 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో రెండవ జోన్ కు 10, మూడవ జోన్ కు 10, నాల్గవ జోన్ కు 11, ఐదవ జోన్ కు 12, ఆరవ జోను కు 9, ఏడవ జోన్ కు 2, ఎనిమిదవ జోన్ కు 6, జివిఎంసి ప్రధాన కార్యాల యానికి 18 ఫిర్యాదులు, మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ కు 3, రెవెన్యూ నకు 3, ప్రజారోగ్యానికి 4, టౌన్ ప్లానింగ్ కు 34, ఇంజనీరింగ్ కు 27, యుసిడికి 7 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళికాధికారి బి సురేష్ కుమార్, కార్యదర్శి సల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, ఇఎ & ఏఓ, డీసీపీ లు, పర్యవేక్షక ఇంజనీర్, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మణిపుర్‌లో మళ్లీ హింస.. ఇళ్లకు నిప్పుపెట్టిన ఆందోళనకారులు

ఇంఫాల్: మణిపుర్‌లో మరోసారి ఘర్షణలు చెలరేగాయి. గత నెల భగ్గుమన్న ఆ రాష్ట్రం.. భద్రతా బలగాల మోహరింపు, పెట్రోలింగ్ వంటి చర్యలతో ఇన్నిరోజులు నివురుగప్పిన నిప్పులా ఉంది. తాజాగా స్థలం విషయంలో మెయిటీ, కుకీ తెగల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. రాజధాని ఇంఫాల్‌లోని న్యూ చెకాన్ ప్రాంతంలో పలు ఇళ్లకు ఆందోళనకారులు నిప్పుపెట్టారు. దాంతో వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వం.. భద్రతా బలగాలను మోహరించింది. మంటలు అంటుకున్న ఇళ్లల్లో చిక్కుకున్నవారిని కాపాడేందుకు సహాయక చర్యలు ప్రారంభించింది. హింసాత్మక ఘటనలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించకుండా కర్ఫ్యూ విధించింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది.

మణిపుర్‌లో ప్రస్తుతం చెలరేగిన అల్లర్లకు మూలం కొన్ని దశాబ్దాలుగా ఇక్కడి జాతుల మధ్య నెలకొన్న వైరమే కారణం. రాష్ట్రంలో మెజారిటీలుగా ఉన్న మెయిటీలకు గిరిజనుల(ఎస్టీ) హోదా కట్టబెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై గిరిజన సంస్థలు ఆందోళనలను ఉధృతం చేశాయి. అవి నిర్వహించిన సంఘీభావయాత్ర హింసాత్మక ఘటనలకు దారితీసింది. కొన్నిరోజుల పాటు రాష్ట్రం మండిపోయింది. ఆ ఘటనల్లో దాదాపు 70 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆర్మీ, పారామిలిటరీ, పోలీసులను మోహరించి, కొద్దిరోజుల తర్వాత పరిస్థితిని అదుపులోకి తేగలిగారు. కానీ మళ్లీ అక్కడి వాతావరణం మొదటికొచ్చేలా కనిపిస్తోంది.

ఇంతకుముందు మణిపుర్‌లో రెండో అతిపెద్ద పట్టణమైన చురాచాంద్‌పుర్ ఈ ఘర్షణలకు కేంద్ర బిందువుగా మారింది. కొద్దిరోజుల క్రితం ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పాల్గొనాల్సిన సభావేదికను ఆ ప్రాంతంలో నిరసనకారులు దహనం చేసిన సంగతి తెలిసిందే.

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి మండలం డొంకాడ గ్రామం లో బాబు జగజీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక ఏమ్మెల్యే గొల్ల బాబురావు ప్రారంభం చేసారు వైసీపీ కార్యకర్తలు నాయకులు పీసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు బిజేఆర్ డొంకాడ యూత్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ బాబు జగ్జీవన్ రామ్ కు పూలమాలవేసి ఆవిష్కరణలో భాగమయ్యారు అదే నిజంగా మాజీ ఉప ప్రధానమంత్రి అయినటువంటి బాబు జగ్జీవన్ రామ్ ఎండకు వానకి తెడవకూడదని ఎన్నో మంచి కార్యక్రమాలు చేసినటువంటి వక్తికి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నటువంటి నేత చల్లటి నీడలో ఉండాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ విగ్రహ ఆవిష్కరణలో భాగంగా పూర్తి స్థాయిలో షెడ్డు వారం రోజులుగా ఏర్పాటు చేస్తానని డొంకాడ గ్రామ ప్రజలకు అలాగే బీజేఆర్ యూత్ కి మాట ఇవ్వడం జరిగింది అందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానికులు యువకులు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ సత్యవతి దంపతులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇల వేల్పు అయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ, డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ దంపతులను ఆలయ ఈవో బందారు ప్రసాద్ ఆలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి వారి చే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎంపీ సత్యవతి దంపతులను ఆలయ ఈవో శాలువా తో సత్కరించడం జరిగింది. తదనంతరం ఎంపీ ఆలయ అభివృద్ధికి ఎంపీ నిధుల ద్వారా మంజూరు చేసిన పనుల పురోగతి గురించి ఈవో తో చర్చించారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్ర తీర ప్రాంతాలు కలుషితం: అమర్నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగంతో సముద్రతీర ప్రాంతాలు కలుషితం అవుతున్నాయని, సముద్ర తీర ప్రాంతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని రాష్ట్ర పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి , స్వచ్ఛత జన్ భాగీదారి మరియు సాగరతీర స్వచ్ఛత ఇండియా G-20 ప్రెసిడెన్సీ ఆధ్వర్యంలో మెగా బీచ్ క్లీన్ అప్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రామకృష్ణ బీచ్ నుండి వైఎంసిఎ వరకు "సాగరతీర స్వచ్ఛత " బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడులు, ప్రాథమిక వనరులు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల సాగర తీరం కలుషితం అవుతుందని, మన సాగర తీరాన్ని కలుషితం కాకుండా కాపాడుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పార్లే ఫర్ ది ఓషన్స్ సంస్థతో కలిసి బీచ్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సముద్ర తీరాన్ని శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని అన్నారు.

జిల్లా కలక్టర్ డా. ఎ. మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ రోజు దేశంలోని సముద్ర తీరాలను శుభ్ర పరచడం లో భాగంగా ఈ రోజు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తో కలిసి విశాఖ సాగరతీరం లో సాగర తీర స్వచ్ఛత కార్య క్రమాన్ని రామకృష్ణా బీచ్ నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. సాగర తీరం లో ఏవైనా ఉపయోగించిన తదుపరి వ్యర్థాలను జి వియం సి వారు ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లలో పడవేయాలని సూచించారు. విశాఖ లో గత సంవత్సర కాలంగా సాగర తీర స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

కాలుష్య నియంత్రణ మండలి సెక్రటరీ శ్రీధర్ మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల తీర ప్రాంతాలలో బీచ్ క్లీనప్ కార్యక్రమం ఈరోజు నిర్వహిస్తున్నామని తెలియజేశారు . ప్లాస్టిక్ పర్యావరణానికి ఎంతో హాని చేస్తుందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలని కోరారు.

నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ సాగర తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరు కర్తవ్యం అని, విశాఖ పర్యాటక ప్రాంతం కాబట్టి ఎక్కువమంది పర్యాటకల్లు బీచ్ ను సందర్శించేందుకు వస్తున్నందున తీరప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, సాగర తీర స్వచ్ఛత బీచ్ క్లీనింగ్ కార్యక్రమం పై కలెక్టర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం బీచ్ లో వివిధ సంస్థల యాజమాన్యాలు ఏర్పాటు చేసిన ఎన్వైరాన్మెంటల్ ఫ్రెండ్లీ స్టాల్స్ , స్కాండ్ ఆర్ట్ ను అతిథులు సందర్శించారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ సీ.ఎం.సాయి కాంత్ వర్మ,డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ విద్యాసాగర్ నాయుడు, అర్బన్ హెల్త్ సెంటర్ సాహెబ్, కాలుష్య నియంత్రణ మండలి జాయింట్ చీఫ్ ఈ ఈ పి ప్రసాద్, ఎస్ ఇ నాగార్జున, ఈ ఈ పి. శ్రీనివాసరావు, నేవీ, కోస్ట్ గార్డ్, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు జెర్సీల అందజేత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పోర్టు యూనియన్ ఫుట్‌బాల్ క్లబ్(ఎఫ్‌యూఎఫ్‌సీ) ఆధ్వర్యంలో 39వ వార్షి పరిధిలో వున్న సెయింట్ అల్లోసిస్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ వేసవి శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. వచ్చే నెల నాల్గో తేదీ వరకు ఈ వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు ఎఫ్‌యూఎఫ్‌సీ కార్యదర్శి మెాది గజేశ్వరరావు(గణ) వివరించారు. ఎఫ్‌యూఎఫ్‌సీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కోటఏధి ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

|| FIRST DEATH ANNIVERSARY ||

In loving memory of our beloved father

Sri Maradapu Rama Krishna

20-02-1956 — 04-06-2022

Your principles and values inspired us through the years.
We will always cherish your living moments for the rest of our lives.

Date: **Wednesday, May 24, 2023**
Time: **12:00 P.M.**

At our residence **Flat #101, Life is Beautiful (Tower), Street #22, Sri Satya Sai Enclave, Military Dairy Farm Road, Old Bowenpally, Secunderabad - 09**

Maradapu Ravi Krishna & Maradapu Radha Krishna
Phone: 9849 365 626

రాంకీ యాజమాన్యం అక్రమ తవ్వకాలపై కలెక్టర్ కు ఫిర్యాదు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలో రాంకీ యాజమాన్యం అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్న చెరువులను మూసివేయాలని గతంలో ఫిర్యాదు మేరకు కలెక్టర్ చర్యలు తీసుకొని చెరువుల తవ్వకాలను నిలుపుదల చేశారు కానీ మరోసారి మహి డ్రగ్స్ పక్కన క కాళీ స్థలంలో చెరువు, కాలువలు, తవ్వకాలను రాంకీ యాజమాన్యం చేపట్టింది గ్రీన్ బెల్ట్ బఫర్ జోన్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న రాంకీ యాజమాన్యంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కి సిజటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు తానం, తాడి, బొడ్డుపువానిపాలెం, గొతు లచ్చన్న కాలనీ, , పరవాడ గ్రామాలు రెండు కిలోమీటర్ల లోపే ఉన్నాయని దీనివల్ల భూగర్భ జలాలు నాశనం అవుతాయని పర్యావరణం దెబ్బతింటుందని వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గని శెట్టి కోరారు.

బందరుకు చంద్రబాబు అనే గ్రహణం వీడింది

కృష్ణా: మచిలీపట్నానికి చంద్రబాబు తీరని ద్రోహం, తీవ్ర అన్యాయం చేశారని సీఎం వైఎస్ జగన్ అన్నారు. మచిలీపట్నం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. పోర్టు రాకుండా చంద్రబాబు ఆటంకాలు సృష్టించారని తెలిపారు.

ఇక్కడ(బందరు) పోర్టు రాకపోతే అమరావతికి డిమాండ్ ఉంటుందని చంద్రబాబు కుట్ర చేశారు. పోర్టు రాకూడదని వేల ఎకరాలను కొనుగోలు చేశారు. తాను అమరావతిలో కొన్న భూముల రేట్లు పెంచుకునే యత్నం చేశారు. ఇప్పుడు బందరు పోర్టు నిర్మాణానికి గ్రహణాలు తొలగిపోయాయని సీఎం జగన్ పేర్కొన్నారు. రూ. 420 కోట్లతో ఫిషింగ్ హార్బర్‌పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే గోల్డ్ కవరింగ్ పరిశ్రమలకు విద్యుత్‌ఛార్జీలను తగ్గించాం. రూ.7.60పై. నుంచి రూ.3.75పై. ఛార్జీలను తగ్గించాం. నాలుగు పోర్టుల ద్వారా లక్షల్లో ఉద్యోగాలు వస్తాయి.ఇకపై ఉద్యోగాల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.

మేం వచ్చాక రైతుల కల సాకారం అయ్యింది. రూ. 550 కోట్లతో మెడికల్ కాలేజ్ నిర్మాణం వేగంగా సాగుతోంది. గతంలో బందరు హెడ్‌క్వార్టర్‌గా ఉన్న ఒక్క అధికారి ఉండేవారు కాదు. ఇప్పుడు కలెక్టర్‌తో సహా యంత్రాగం మొత్తం ఇక్కడే ఉంటోంది. మరో 24 నెలల్లోనే బందరు రూపు రేఖలు మారిపోతాయని సీఎం జగన్ ఆకాంక్షించారు.

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటవురట్ల, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013765256

Lawsons bay colony New/old flats for sale

NEW
One flat for one floor Premium construction
Each flat 1700 SFT, 3 BHK
All flats facing East.
Car parking lift generator available.
Loan facility available.
Ready to occupy, Very reasonable price.

Lawsons bay colony
Second sales 10:45 SFT, 2 BHK, North facing,
Lift car parking generator available,
5th floor, Contact me for further details.
Kadambari consultancy services
PSR Prabhu,
90 63 80 1556/ 8977901556

FLAT for SALE

MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

We undertake construction works of Individual houses, Group houses, Apartments and all *types of civil works.If any one required please contact me Osr sastry*
Sri sitarama constructions
Ph:9293169255

Star Health and Allied Insurance Co. Ltd.
స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్.
మీకు ఆరోగ్య బీమా ఉందా..?
DO YOU HAVE A HEALTH CARD..?
If not, its Available Here
M.Chandra Mouli
Health Insurance Specialist
8977899939

INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA
SOUTH FACING House 6 years old.
255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor::
2bhk with attached bathrooms
1st floor::
3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.
10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

WANTED DISTRIBUTERS
Fitearly
Super Food
A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.
IQ Up-HG
A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.
IQ Up-HB
An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.
These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.
* Marketing and Business promotion Support is offered for Distributors.
Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam

Serve Your Kids High Protein Rich Deit With
A2 COW PANEER
Offers At
10% DISCOUNT

BUY NOW
SWACHH MILLETS
NATURAL & ORGANIC GROCERY MART
MAIN ROAD
VISALAKSHINAGAR , VISAKHAPATNAM
PH : 9966683545 , 9966643545
www.swachhmillets.com

Wanted Independent House
Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.